కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 25, మార్చి 2026 | 16 పేజీలు


2లో

## యూనివర్సిటీలో ప్రణాళిక లేని తవ్వకాలు

# లక్షల్లో నష్టం...!

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం జరుగుతోందని శాతవాహన యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోందని మంగళవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో వారు పేర్కొన్నారు.

## నేడే డాల్ఫిన్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

### హాజరుకానున్న సినీనటి మెహరీన్ పీర్జా



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: వైద్యరంగంలో పేరెన్నికగన్న డాల్ఫిన్ హాస్పిటల్ రెండవ బ్రాంచ్ పట్టణంలో బుధవారం ప్రారంభం కానుంది. ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ తెలుగు సినీనటి మెహరీన్ పీర్జాడ హాజరుకానున్నట్లు హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. గైనకాలజీ, ప్రసూతి, నవజాత శిశువు, చిన్న పిల్లల వైద్య సేవలు అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొన్నారు. జిల్లావాసులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి నిర్వాహకులు కోరారు. ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుక ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.


2లో

## కాంగ్రెస్ పార్టీతో అనుబంధం తెంచుకోవద్దు

**భవిష్యత్తు విషయాలు చర్చించుకుందాం.. జీవన్ రెడ్డి ఇబ్బంది పడ్డారు వాస్తవమే.. టిపిసిసి అధ్యక్షులు మహేష్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కాంగ్రెస్ పార్టీతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనుబంధం తెంచుకోవద్దు అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బుధవారం రాజీనామా చేస్తున్నందున టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసానికి చేరుకొని 30 నిమిషాలు పలు విషయాలపై చర్చించారు.




## మావోయిస్టు అగ్రనేత

# పాపారావు లొంగుబాటు..!

### లొంగిపోయిన వారిలో డివిసిఎం కమిటి సభ్యుడు ప్రకాష్‌తోపాటు

### మరో 17 మంది సభ్యులు.. వీరిలో మహిళలు 7గురు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలోని పలు రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీ ఇప్పుడు ఆపరేషన్ కగార్‌తో.. అతలాకుతలమై రెండు సంవత్సరాలు పాటు సాగిన ఆపరేషన్‌లో వందలాది మంది ఎదురుకాల్పుల్లో చనిపోగా, దేశంలోని పలు రాష్ట్రాలలో ఇప్పటి వరకు రెండువేల పైచిలుకు మంది లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌లో భాగంగా 2026, మార్చి31వ తేదినాటికి డెడ్‌లైన్ విధించడంతో ఆసమయం దగ్గర పడుతున్న వేళ మావోయిస్టు పార్టీలోని చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని పశ్చిమబస్తర్ డివిజన్‌లో కీలక మోస్ట్‌వాంటేడ్ కమాండర్‌గా పలు రాష్ట్రాలలో అనేక కేసులు నమోదై ఉన్న కమాండర్ పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య

2లో





## కాంగ్రెస్ పార్టీతో అనుబంధం తెంచుకోవద్దు

**భవిష్యత్తు విషయాలు చర్చించుకుందాం**

**జీవన్ రెడ్డి ఇబ్బంది పడ్డారు వాస్తవమే**

**టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అనుబంధం తెంచుకోవద్దు అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బుధవారం రాజీనామా చేస్తున్నందున టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసానికి చేరుకొని 30 నిమిషాలు పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి గత నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు అందించాలని, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయవద్దని తెలుపుతున్నామని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఇబ్బంది పడ్డారని, కాంగ్రెస్ పార్టీతో జీవన్ రెడ్డికి ఎంతో అనుబంధం ఉన్నదని ఈ బంధాన్ని తెంచుకోవద్దని భవిష్యత్తు విషయాలు చర్చించుకుని ముందుకు వెళదామని పార్టీ లో ఏమి చేద్దాము ఆలోచించుకుందామని పేర్కొన్నారు మరోసారి ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయవద్దని మీ సేవలు పార్టీకి ఎంతగానో అవసరం ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం జీవన్ రెడ్డి నివాసానికి ఏఐసీసీ సెక్రెటరీ వంశీచందర్ రెడ్డి చేరుకొని గంటసేపు పలు విషయాలు చర్చించారు. అనంతరం వంశీచందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితుడిగా కన్నా వారి వ్యక్తిత్వానికి అభిమానిగా రావటం జరిగింది రాజకీయ ఉద్దేశ్యం లేదు. నా తరుపున వారి విషయంలో ఎలాంటిది కోరేది లేకున్న ఒక అభిమాని గా కలవ డానికి రావటం జరిగింది.



అతనికి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంది. 2014 నుంచి శాసన సభలో నేను ఉన్నప్పుడు శాసన సభలో అన్ని సమస్యల విషయంలో లేవనెత్తి ప్రశ్నించే వారు వారిని చూసి మేము నేర్చుకున్నాము. వారి మనసులో ఉన్న విషయాలను ప్రస్తావించారు వారు విలువలతో కూడిన ఆ రాజకీయాలు చేయాలనే ఉద్దేశంతో తో ఉన్నారు, అది నాకు తెలుసు వారు నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని మార్చుకోరు. నేను మీ ద్వారా కోరేది ఒక్కటే దేశం మొత్తంలో రాజకీయాలలో దేశంలో ఉన్న అత్యంత నిజాయితీగా పరుగులు గా మొదటి వరుసలో ఉంటారు. ప్రజలకోసం రాజకీయాలలో అన్ని ధార పోసి ఆయన కుటుంబం కోసం కూడా పట్టించు కోలేదు ప్రజలకోసం మాత్రమే ఆలోచించిన వ్యక్తి పార్టీకి దూరం కాకూడదు అని కోరుతున్నాము. అందరి ఇండ్లలో సమస్యలు , మనస్పర్థలు ఉంటాయి కొంచం సర్దుకొని పోవాలని నా కోరిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి జీవన్ రెడ్డి పై అపారమైన నమ్మకం ఉంది. వారు కాంగ్రెస్ లో కొనసాగుతూ మాకు దిశ నిర్దేశం చేయాలని కోరుతున్నాను అని పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి భేటీ అయిన వారిలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ అది శ్రీనివాస్ ఉన్నారు.

## మావోయిస్టు అగ్రనేత పాపారావు లొంగుబాటు..!

**లొంగిపోయిన వారిలో డివిసిఎం కమిటి సభ్యుడు ప్రకాష్ తోపాటు మరో 17 మంది సభ్యులు.. వీరిలో మహిళలు 7గురు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలోని పలు రాష్ట్రాలలో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీ ఇప్పుడు ఆపరేషన్ కగార్‌తో.. అతలాకుతలమై రెండు సంవత్సరాలు పాటు సాగిన ఆపరేషన్‌లో వందలాది మంది ఎదురుకాల్పుల్లో చనిపోగా, దేశంలోని పలు రాష్ట్రాలలో ఇప్పటి వరకు రెండువేల పైచిలుకు మంది లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌లో భాగంగా 2026, మార్చి31వ తేదినాటికి డెడ్‌లైన్ విధించడంతో ఆసమయం దగ్గర పడుతున్న వేళ మావోయిస్టు పార్టీలోని చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని పశ్చిమబస్తర్ డివిజన్‌లో కీలక మోస్ట్‌వాంటెడ్ కమాండర్‌గా పలు రాష్ట్రాలలో అనేక కేసులు నమోదై ఉన్న కమాండర్ పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య మరో 17మంది మావోయిస్టులు వారి ఆయుదాలతో పాటు నేడో.. రేపో.. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ ఎస్పి ఎదుట లొంగిపోనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు రాడర్ వ్యవస్థతో మావోయిస్టుల కదలికలను ఎప్పటికప్పుడు దండకారణ్యంలో పసిగడుతున్న భద్రత బలగాలు. పాపారావు ఆయన అనుచరుల కోసం దండకారణ్యంలో ప్రత్యేక ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ మేరకు మధ్యవర్తుల ద్వారా మంగళవారం ఉదయం చత్తీస్‌ఘడ్‌లోని నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోకి వెళ్లిన మధ్యవర్తులు చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. చర్చలు సఫలం కావడంతో లొంగుబాటు కోసం చకచక ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తుంది. మార్చి 31 దగ్గర పడుతున్న ఈ తరుణంలో దేశంలోని నలుమూలాల మావోయిస్టుల సంపూర్ణ నిర్మూలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ఇప్పటి వరకు దాదాపుగా సత్ఫలితాలనే ఇచ్చింది. ఆపరేషన్ కగార్ 2 దాడులను తట్టుకోలేని కేంద్ర, రాష్ట్ర కమిటీలకు చెందిన మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లోజుల వేణుగోపాల్, తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్‌లాంటి అగ్రనేతలు ఇప్పటికే వందల సంఖ్యలో



చాలా మంది తమ అనుచరులతో కలిసి లొంగిపోయారు. ఇది ఇలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, జార్ఖండ్‌కు చెందిన మిసేల్ బెస్రా, నరహరి ఇప్పటికే అజ్ఞాతంలోనే ఉండిపోయారు. వీరిలో మావోయిస్టు అధినేత గణపతి, నరహరి ఆచూకీ ఎలాంటి సమాచారం భద్రత బలగాలకు అందకపోవడంతో తమ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం రాడర్ వ్యవస్థతో పాపారావు అయన అనుచరులను గుర్తించడం జరిగినట్లు భద్రత బలగాలు పేర్కొంటున్నాయి. జనజీవన స్రవంతిలోకి రావడం చర్చలు సఫలికృతమైనట్లు విశ్వసనీయ సమాచారం. జార్ఖండ్ అగ్రనేత మిసేల్ బెస్రా లొంగుబాటు కోసం భద్రత బలగాలు శతివిదాల ప్రయత్నిస్తున్నారు. ఇంక ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు టాప్‌మోస్ట్ లీడర్లు పార్టీలో కొనసాగుతున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారిని వేళ్ల మీద లెక్కించే కొంతమంది మావోయిస్టు సీనియర్ నాయకులు ఇంక అజ్ఞతంలో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడిస్తున్నాయి. మార్చి 31 లోగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా ఆయుదాలతో ముందుకు వచ్చి లొంగిపోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు శివధర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు జనజీవన స్రవంతిలోకి రావాలని, రెడ్ కార్పెట్ పర్చి స్వాగతిస్తున్నారు. మార్చి 31వ తేది డెడ్‌లైన్ ముగిసాక ఏరివేత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్నారు. లొంగిపోనున్న పాపారావు పేరున 2కోట్ల రూపాయల రివార్డ్ ఉన్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఆయన వెంట వచ్చే మావోయిస్టులకు వారిపైన ఉన్న రివార్డులను యధావిధిగా వారికి అందజేస్తామని అధికారులు వెల్లడిస్తున్నారు.

## బీర్పూర్ మండలంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పర్యటన..

**కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ, అభివృద్ధి పనుల పరిశీలన**

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పర్యటనలో భాగంగా పేద ఆడబిడ్డల పెళ్లిలకు మంజూరైన 28 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం బీర్పూర్ మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను స్తానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించి త్వరితగతిన ఆసుపత్రి పనులు పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాళ్ళ ధర్మారం గ్రామంలో 10 లక్షలతో మహిళ సంఘం భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం తో పాటు, రంగాసాగర్ గ్రామంలో 5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు అభివృద్ధి

పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్ ,ఎమ్మార్వో సుజాత, ఎంపీఓ మధుసూదన్, గిరిధావర్లు శ్రీనివాస్, రాహుల్, మాజి కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాజగోపాల్ రావు, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు హరీష్, సుశీల్ సృజన, రంగు లక్ష్మణ్, పూదూరి రాజకుమార్ శ్రీలత, చల్ల లక్ష్మణ్ వినోద, చిక్రం మారుతి, బనక సతీష్, పురుక రామచంద్రం దీపకల్పన, బోడ సాగర్, నరస య్య, మాజీ సర్పంచ్లు మహిపాల్ రెడ్డి, నరేందర్, నరపక రమేష్ వివిధ గ్రామాల ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యూనివర్సిటీలో ప్రణాళిక లేని తవ్వకాలు

# లక్షల్లో నష్టం...!

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం జరుగుతోందని శాతవాహన యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ సొమ్ము ఖిబూడిదలో పోసిన పన్నీరుఖిగా మారుతోందని మంగళవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో వారు పేర్కొన్నారు.

**ముందస్తు ప్లాన్ లేదు.. పైప్‌లైన్ గుర్తించలేదు..!..**

యూనివర్సిటీలో కొత్తగాలా కాలేజీ నిర్మించాలని నిర్ణయించిన యూనివర్సిటీ అధికారులు, కనీస క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే పనులు ప్రారంభించారని విమర్శించారు. రెండు నెలల క్రితం ఎటువంటి సమగ్ర సమావేశాలు నిర్వహించకుండానే తవ్వకాలు చేపట్టారనీ ఆరోపించారు. యూనివర్సిటీలో తవ్వకాలు జరిపిన ప్రాంతంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ వెళ్తున్నట్లు ఆలస్యంగా అధికారులు గుర్తించారు. పైప్‌లైన్ దెబ్బతింటే ప్రమాదం అని గ్రహించి, లక్షల రూపాయలు ఖర్చు చేసి తీసిన గుంతలను రాత్రికి రాత్రే మట్టితో పూడ్చివేయడం గమనార్హమని పేర్కొన్నారు. భారీ జీతాలు తీసుకుంటున్న అధికారులు కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని నాయకులు విమర్శించారు. పనులు మొదలుపెట్టి, మళ్ళీ పూడ్చివేయడంతో జరిగిన ఆర్థిక నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు..?" అని వారు ప్రశ్నించారు. లా కాలేజీ తవ్వకాల పేరుతో ఇప్పటివరకు ఖర్చు చేసిన ప్రతి రూపాయి లెక్కను బహిర్గతం చేయాలనీ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు.

**రిజిస్ట్రార్ స్పందన కరువు:** ఈ వ్యవహారంపై వివరణ కోరేందుకు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించలేదు.

## కొండగట్టు అంజన్న జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

**జయంతికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**అంజన్న ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్**



మల్యాల/ ప్రభాతవార్త తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు జరిగే హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు, ఈ మేరకు కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించిన అనంతరం మంగళవారం ఆయన కొండగట్టు ఆలయానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో వచ్చి జయంతి ఏర్పాట్లపై ఆలయ అధికారులు, వివిధ శాఖల ఉన్నత అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను ఏర్పాట్ల ను పరిశీలించారు, ముఖ్యంగా ఆలయంలో పారిశుద్ధం లోపించకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ,విద్యుత్ నిరంతర సరఫరా, భక్తులకు అందుబాటులో మంచినీరు , కోనేరు పరిశుభ్రత, మాల విరమణ కు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా, క్యూలైన్లు, బార్కేటింగ్ వ్యవస్థ, తల నీలాలు, ప్రత్యేక దర్శనాల టికెట్లు, ప్రసాదాల కౌంటర్లను విరివిగా ఏర్పాటు చేసి, దీక్షల విరమణ ,కోనేరు, స్వామి వారి దర్శనానికి వెళ్లే దారులలో పటిష్టమైన బారికేడింగ్ వ్యవస్థ తోపాటు అదనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను చేపట్టాలన్నారు పాత మెట్ల దారి ,ఘాట్ రోడ్డు, నాచుపల్లి రోడ్డు మార్గాన భక్తులకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి, వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, కాగా, చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా 2 నుండి 3 లక్షలలో భక్తులు కొండగట్టుకు తరలివచ్చే అవకాశం ఉన్నందున పోలీసులు భద్రతాపరమైన ఏర్పాట్లతో పాటు పటిష్టమైన భారీ కేడింగ్ తో సులభంగా భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు, అన్ని శాఖల ఆధ్వర్యంలో సమన్వయంతో కొండగట్టులో సిబ్బందిని నియమించి జయంతికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మూడు రోజుల ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు, ఆయనతో పాటు అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, జిల్లా వైద్యాధికారి సుజాత, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఫారెస్ట్, అధికారుల తో పాటు ఆలయ ఈవో అంజన రెడ్డి, మల్యాల సీఐ నీలం రవి ,ఎస్ఐ నరేష్ కుమార్, మల్యాల తహసిల్దార్ వసంత ,ఆలయ ఏఈవో హరిహరనాథ్ పాల్గొన్నారు,

# జగిత్యాల నియోజకవర్గం ప్రజలు అందరూ నా కుటుంబ సభ్యులు

## జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాతవార్త :

జగిత్యాల నియోజకవర్గం ప్రజలు అందరూ నా కుటుంబ సభ్యులు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు సారంగాపూర్ మండలము లో ని కొనాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి,వడ్డెర కాలనీ గ్రామంలో 10 లక్షలతో ఒకటి,రేచపల్లి గ్రామంలో 20 లక్షలతోరెండు ,సారంగాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి మంగళవారం మహిళ సంఘ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ చేశారు అనంతరం ఆయా గ్రామాల లో మాట్లాడుతురాష్ట్రం లో మహిళలకు 57వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు తద్వారా మహిళలు ఆర్థిక పురోగతి సాధించావాలన్నారు మహిళా సంఘం భవనం తో పాటు మహిళలకు 30 లక్షల తో గోదాం నిర్మాణం చేపట్టి ఆరు కిటికీలు పెట్టి అవసరమైనపుడు శుభ కార్యక్రమాలు నిర్వహించకోవచ్చు అన్నారు.గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు,వైకుంఠ ధామాలు పరిశుభ్రంగా పచ్చదనంగా ఉండే విధంగా చూడాలని అన్నారు..ప్రభుత్వం అంటే రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి కార్యదర్శి వరకు అని అందరూ కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ను అధికారులు పకట్బందిగా అమలు చేయాలన్నారు గ్రామాల్లో అటవీ ఏరియాలో ఇప్పటికే గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వారికి అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే అవకాశం పరిశీలిస్తున్నామని అన్నారు



తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం అభివృద్ధి కి అధిక ప్రాధాన్యం ఉందన్నారు అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల కు మంజూరు అయ్యాయన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 1 కోటి 43 లక్షలతో నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది అని అదనంగా 10 లక్షల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు గోదావరి పుష్కరాల కోసం పుష్కర ఘాట్ నిర్మాణానికి,రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలీం,సర్పంచులు ఆకుల రమేష్ పల్లపు మాధవి బాపిరాజు బాస మహేష్,అరుణ శేఖర్,సొల్లు సురేందర్ మ్యకల శేఖర్, చిరంజీవి,పుష్పనాథ్, రమేష్ గంగారం, ఉప సర్పంచులు కిష్టయ్య,లావణ్య మల్లేశం,ఎడమల నరేందర్,లచ్చయ్య,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి కోల శ్రీనివాస్ మల్లారెడ్డి శేఖర్ గౌడ్ రాజేశం, పంచాయతీ రాజ్ ఏ ఈ రాజ మల్లయ్య,ఏపీఎం చంద్ర కళ,మహిళ సంఘాల సభ్యులు వార్డు సభ్యులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం నిల్వకు గోదాములను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** యాసంగి సీజన్ ధాన్యం నిల్వ చేసేందుకు గోదాములలో తగిన స్థలం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ వేణుతో కలిసి పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్, శాంతి నగర్ ప్రాంతాల్లో ఉన్న వేర్‌హౌసింగ్ గోదాములను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదాములలో ప్రస్తుతం ఉన్న బియ్యాన్ని త్వరగా తరలించి,



కొత్త ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా ఖాళీ స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు. అంతకు ముందు పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని వైద్య శాలలను సందర్శించి, రోగుల వివరాలను, మందుల అందుబాటును ఆరా తీశారు. ఆసుపత్రిలో మందుల స్టాక్ ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. ఈ పర్యటనలో డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మారుతి, డీ.సీ.ఎస్.ఓ శ్రీనాథ్, డీఎం సివిల్ సప్లై శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రీడింగ్ ఛాంపియన్ షిప్ విద్యార్థుల ఎంపిక

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

పఠన సామర్థ్యాన్ని, చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడం కోసం



మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను మంగళవారం నిర్వహించినట్లు మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ పేర్కొన్నారు ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల నుండి తెలుగు, ఆంగ్లము భాషల్లో ఎంపిక చేసినట్లు తెలిపారు. పోటీ ఉద్దేశ్యం ప్రాథమిక తరగతుల విద్యార్థుల్లో పఠనసామర్థ్యాన్ని పెంపొందించడం,పుస్తకాల పట్ల ఆసక్తిని పెంపొందించి, స్వచ్ఛంద పఠన సంస్కృతిని ప్రోత్సహించడం అనిపేర్కొన్నారు మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు.. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థుల వివరాలు తెలుగు భాషలో 1.జి. శ్రీకాంత్ 5 వ తరగతి ఎంపిపిఎస్ తారుపల్లి2..బుర్ర వయనతేజ 4 వ తరగత ఎంపీపీ ఎస్ రాతపల్లి 3.సిహెచ్. అద్విఒకటవతరగతి ఎంపిప మడిపల ఇంగ్లీషులో 1.కె. మాన్విత 2 తరగతి ఎం పి పి ఎస్ వెన్నంపల్లి2. ఏ. మనస్వి నాలుగవ తరగతి ఎంపీపీ ఎస్ పెగడపల్లి పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రఘురాం, జగదీశ్వర చారి, వెంకటేష్, కోటేశ్వర్ న్యాయ నిర్ణీతలుగా పులి శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బండారి కుమార్, మాధవి వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోత్కపల్లి పోలీసులు

ఓదెల,ప్రభాతవార్త:

బీఆర్ఎస్వీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు బకాయిలు



చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి పిలుపునివ్వగా మంగళవారం ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీసులు మండలంలోని బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో అర్ధరాత్రి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు, మాటల వరకే పరిమితం అయ్యాయి ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదు విద్యార్థి విభాగం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరు కావున ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసారు అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్,బిఆర్ఎస్వి నాయకులు కాశవేణి నరేష్,యూత్ నాయకులు గద్దం అజయ్,గట్టు వినయ్ గౌడ్ తదితరులు ఉన్నారు

# బాధలోనే ఇద్దరికి చూపులు ప్రసాదించిన అభిరామ్

**ఓదెల,ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ధర్మారం నివాసి బొజ్జ సంపత్ కుమారుడు అభిరామ్(6) కరెంట్ షాక్ తో మరణించారు వారి కుటుంబ సభ్యులు గుండెనిండా బాధ ఉన్నా కొడుకు నేత్రాలు సదాశయ ఫౌండేషన్ ద్వారా దానం చేశారు తమ్ముడు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన గ్రామ పెద్దలు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు 23.3.26 మంగళవారం ధర్మారం నివాసి బొజ్జ సంపత్ కుమారుడు అభిరామ్ ( 6) కరెంట్ షాక్ తో మరణం చెందగా, మిత్రుడు విద్యాసాగర్ నేత్రదానం పై అవగాహన కల్పించగా వారు స్పందించడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి,



హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లితండ్రులు బొజ్జ సంపత్, స్వప్నలకు సహకరించిన కుటుంబ సభ్యులకు, అవగాహన కల్పించిన మిత్రులు విద్యాసాగర్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ ప్రచార కార్యదర్శి వాసు, పాలకుర్తి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ క్యాతం మల్లేశం మేర్గు.సారంగం అభినందనలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# చెల్పూర్‌లోని రెండు ఇండ్లలో దొంగతనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా పలు ప్రాంతాలలో నెల రోజులుగా అక్కడక్కడ వరుస దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం శంకరపట్నం మండలం ఆముదాలపల్లి, మెటుపల్లి గ్రామాలలో 8ఇండ్లలో దొంగతనాలు జరిగాయి. నిన్న వీణవంక, నేడు హుజురాబాద్, జమ్మికుంట పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు పెరిగిపోవడంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెలలో సుమారు 10 మోటర్ సైకిళ్ల గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు మొరపెట్టుకుంటున్నారు. చెల్పూర్ గ్రామపంచాయితీ పరిధిలోని తోకలపల్లిలో సోమవారం రాత్రి గౌడుగు చేరాలు, బొనగిరి తిరుపతి ఇండ్లలో దొంగలు పడి ఇంటివెనుకాల ఉన్న రెండు 30కిలోల బాయిలర్‌లు ఎత్తుకెళ్లారు. ఇది ఇలా ఉండగా.. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మడిపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఇదే గ్రామానికి చెందిన కస్తూరి రమ అనే మహిళ ఇంటిలో ఉండగా బియ్యం గిర్ని (పిండి) పట్టాలని లోనికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు. ఇది ఇలా ఉండగా వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపాక గ్రామంలో రెండు రోజుల క్రితం గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయం, రేణుకదేవి ఆలయాలలో తాళాలు పగులగొట్టి సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, కొన్ని వెండి వస్తువులు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఇదే మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళ నార్ల కమలమ్మ ఇంట్లో ఉండగా గుర్తుతెలియని ఆగంతకుడు ఇంట్లోకి ప్రవేశించి మూడు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. ఇదే మండలంలోని బేతిగల్ గ్రామంలో పలువురు రైతులకు చెందిన విద్యుత్ మోటర్‌లు పగులగొట్టి వేలాది రూపాయల రాగి వైర్‌ను దోచుకెళ్లారు. అనేక సంఘటనలు జరుగుతున్న ఈ ప్రాంతంలో సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, హోంగార్డులను, కానిస్టేబుళ్లను పంపి విచారణ జరిపి కాగితాలపై నమోదు చేసుకుని చేతులు దులుపుకుంటున్నారోే తప్ప.. ఇన్ని సంఘటనలు జరిగిన ఒక్క కేసును కూడా చేదించకపోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెల్పూర్ గ్రామంలో మొఖాలకు మునుగులు ధరించి, ఇనుపరాడ్లు చేతపట్టుకుని గ్రామంలో పలు వాడల్లో కలియతిరిగి ఇండ్ల ధర్వజాల తలుపులు కొట్టడంతో ఆ ఇంట్లోని వారు పెడబొబ్బలు పెట్టడంతో కుక్కలు పదుల సంఖ్యలో వెంటపడడంతో కుక్కల మొరిగిన అరుపులకు దొంగలు జారుకున్నారు. బంగ్లాలపైన పడుకున్న వారు దొంగలు సంచరించే సన్నివేశాలను కళ్లారా చూసినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. జరుగుతున్న వరుస దొంగతనాలపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో బాధ్యులు ఫిర్యాదు చేసినప్పటికి అన్ని కేసులు నమోదు అయినట్లు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్, జమ్మికుంట పోలీస్ స్టేషన్ల ఉన్నతాధికారులు సంబంధిత గ్రామాల పోలీస్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, దొంగతనాలకు గురైన గ్రామాల ప్రజలు పోలీసులను చేతులెత్తి వేడుకుంటున్నారు.


**రికవరీ ఆఫీసర్–I/II కార్యాలయం**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (DRT – 1)**
**3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్–500001**

**డిమాండ్ నోటీసు**

రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్రప్టసీ యాక్ట్, 1993లోని సెక్షన్ 25 నుండి 28 మరియు ఆదాయ పన్ను చట్టం 1961కి 2వ షెడ్యూల్‌లోని రూల్ 2 క్రింద నోటీసు

**RC/123/2025** **11-03-2026**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వర్సెస్
యం.డి. ఓలి పాషా

దిగువారికి

**(CD– 1) యం.డి.ఓలి పాషా,** తండ్రి మసూద్, ఇం.నం 5–38, దేవరాంపల్లి, పోస్ట్ యడ్లపల్లి, కాటారం మండలం, కరీంనగర్, తెలంగాణ –505503

**OA/32/2025**లో ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (DRT–1) వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులకునుగుణంగా జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం మీరు (ఉమ్మడిగా మరియు విడివిడిగా / పూర్తిగా / పరిమితంగా) **రూ. 78,305/- (డెబ్బై ఎనిమిది వేల మూడు వందల ఐదు రూపాయలు మాత్రమే)** వ్యయాలు మరియు రాబట్టుకొను వరకు 15–01–2025 నుండి వర్తింపుతో సాలీనా సింపుల్ ఇంటరెస్ట్ వంతున రికవరీ సర్టిఫికేట్‌లో తెలిపిన ప్రకారం వివిధ రేట్ల వంతున భవిష్యత్ వడ్డీ మరియు పెండెంటిలైట్‌తో సహా **రూ. 51,77,140/– (యాభై ఒక్క లక్షల డెబ్బై ఏడు వేల నూట నలభై రూపాయలు మాత్రమే)** బకాయి ఉన్నారని తెలియజేయడమైనది.

2. నోటీసు స్వీకరణ తేదీ నుండి 15 రోజులలోగా పై మొత్తాన్ని చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీకు సూచించడమైనది, లేని యెడల రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టూ బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 మరియు దాని క్రింద రూల్స్ ప్రకారం రికవరీ చేయబడును.

3. తదుపరి విచారణ తేదీన లేదా ఆలోగా మీ అసెట్స్ వివరాలు అఫిడవిట్‌పై తెలియజేయాల్సిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది.

4. తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు **15–04–2026న ఉ. 10.30గం.లకు** దిగువ సంతకందారు సమక్షంలో హాజరుకావల్సిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది.

5. పైన తెలిపిన మొత్తాలకు అధనంగా, మీరు దిగువ వాటిని చెల్లించుటకు బాధ్యులవుతారు..

(a) సర్టిఫికేట్/ అమలు ప్రొసీడింగ్స్ యొక్క ఈ నోటీసు తరువాత వెంటనే ప్రారంభమయే కాలానికి చెల్లించదగు సదరు వడ్డీలు,

(b) ఈ నోటీసు సర్వీస్‌కు మరియు వారెంట్స్ మరియు ఇతర ప్రక్రియ మరియు అన్ని ఇతర ప్రొసీడింగ్స్‌కు సంబంధించి అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులను బకాయి మొత్తాలలో వసూలు చేసుకోబడును.

**11-03-2026** తేదీన నాచే ట్రిబ్యునల్ ముద్ర వేయబడి ఇవ్వబడినది.

**రికవరీ ఆఫీసర్,**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (DRT- 1)**

# ప్రైవేట్ ఆస్పత్రులు స్కానింగ్ సెంటర్ ల ఆకస్మిక తనిఖీ

**నిబంధనలు పాటించకుంటే**

**చర్యలు తప్పవు**

**జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి**

**డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను, స్కానింగ్ సెంటర్లను జగిత్యాల డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలని, అతిక్రమించిన వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ఆసుపత్రులు, క్లినిక్స్ వంటి వైద్య సంస్థలు ప్రభుత్వ నియమాల ప్రకారం నమోదు అయి, ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలి అనే చట్టం ను, పిసిపిఎన్డిటి యాక్ట్,గర్భంలో ఉన్న శిశువు లింగాన్ని తెలుసుకోవడం లేదా చెప్పడం నిషేధించి, ఆడ శిశువుల హత్యను నివారించడానికి రూపొందించిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనుమతుల కోసం రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్టర్ల ద్వారా నే వైద్య సేవలు అందించాలని, కొత్తగా ఎవరైనా వచ్చినట్లయితే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల లో మళ్ళీ జతచేయాలని అలా చేశాకే వారి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. 1994 గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం యాక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ ఆయన పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అప్పజెప్పాలని, ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, అలా చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫ్లెక్సీ బోర్డులు , ఫోంబోర్డులు ఏర్పాటు చేయవలెనని, నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరుచబడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, సూపర్వైజర్లు నాగభూషణం, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.




## కోరుట్ల డిపో నుండి అరుణాచలం గిరిప్రదక్షిణకు సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

ఏప్రిల్ 1 పౌర్ణమిని పురస్కరించుకొని అరుణాచలంలో గిరి ప్రదక్షణ చేయాలనుకునే భక్తుల కొరకు కోరుట్ల డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతున్నదని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సు ఈ నెల 30న సాయంత్రం 4 గంటలకు కోరుట్ల డిపో నుండి బయలుదేరి 31న కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, దర్శనం చేసుకుని, 1న ఉదయం అరుణాచలం చేరుకొని గిరి ప్రదక్షణ, అరుణాచలేశ్వరుని దర్శన అనంతరం అదే రోజు రాత్రి బయలుదేరి 2న మహానంది, జోగులాంబ శక్తిపీఠం దర్శనం చేసుకొని సాయంత్రం వరకు కోరుట్ల కు తిరిగి వచ్చునన్నారు. ఈ టూర్ ప్యాకేజీ ధర ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం కలుపుకొని పెద్దలకు రూ. 5వేల 500, పిల్లలకు 4వేల 180గా సంస్థ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

అర్హులైన, నూతన పట్టా పాసుపుస్తకం వచ్చిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని నాగమణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పెట్టుబడి కింద అందించే రైతు భరోసా కోసం ఫిబ్రవరి 28, 2026 వరకు కొత్తగా పట్టా పాసుపుస్తకం పొందిన రైతులు అర్హులన్నారు. ఇప్పటివరకు రైతు భరోసా పొందని అర్హులైన రైతులు, వివరాలు నమోదు చేయించుకొని రైతులు వెంటనే రైతు వేదికల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ దరఖాస్తులు ఈ నెల 25 వరకు సమర్పించాలని అన్నారు. దరఖాస్తు పత్రంతో పాటు పట్టా పాస్బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్బుక్ సంబంధిత పత్రాలు తీసుకురావాలని సూచించారు.

## అభివృద్ధి పనులపై డీఆర్డీవో సమీక్ష

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో మంగళవారం డీఆర్డీవో రఘువరన్ సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులు, మహిళా సంఘ భవన నిర్మాణాన్ని మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి అక్కడి పురోగతిని సమీక్షి ంచారు .అనంతరం ఐలాపూర్ గ్రామంలో కొనసాగుతున్న సామూహిక మరుగుదొడ్డి నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను ఒక వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో మెటీరియల్ పేమెంట్ విధానాన్ని కంప్యూటర్ ద్వారా సమీక్షి ంచి, చెల్లింపులు పారదర్శకంగా, సమయానికి జరిగేలా చూడాలని సూచించారు. ఎంపీడీవో వోదెల రామకృష్ణ, ఏపీవో మమత, టీఏ దారా సింగ్, సంబంధిత గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఈ లెక్కింపు ద్వారా ఆలయానికి రూపాయలు 70 వేల 550 నగదు వచ్చినట్లు ఈవో విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం. రాజ మురళి, ఆలయ చైర్మన్ కటుకం రాజేశం, ధర్మకర్తలు, సర్పంచ్ ద్యాగ గంగాధర్, అర్చకులు వెంకటరమణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయ ఉండే లెక్కింపు దేవాదాయ శాఖ పరిశీలకుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 90వేల 576 నగదు రూపంలో ఆదాయంగా సమకూరుంది. ఈ ఉండే లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమురళి, ఆలయ ఈఓ విక్రమ్, ఆలయ చైర్మన్ నరసయ్య, ధర్మకర్తలు దివాకర్, రాములు, గంగాధర్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, అర్చకులు నరసింహచారి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## వాహనాల మరమత్తులు చేపట్టండి

**వాహనాలు వినియోగం లోకి తీసుకురావాలే**

**చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలి**

**మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



వాహనాల మరమత్తులు త్వరగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు కొత్త బస్టాండ్ వాటర్ ట్యాంక్ దగ్గర శానిటేషన్ వాహనములు ట్రాక్టర్లు, ఆటోలు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తరచు వాహనములు మరమ్మతుకు గురవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయిల్ చేంజ్ సకాలంలో చేస్తూ మెయింటెనెన్స్ చేయాలని ఆదేశించారు. పట్టణ శానిటేషన్ లో వాహనములు చాలా కీలకమని 100 శాతం ఇంటింటి చెత్త సేకరించాలని ఆదేశించారు. ప్రస్తుతం రిపేర్ చేయవలసిన వాహనంలో సకాలంలో మరమ్మతులు చేయించి వినియోగం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట కౌన్సిలర్లు అరవ లక్ష్మీ శ్రీ, జుంబర్తి గంగా లక్ష్మి శ్రీ రాజ్ కుమార్, చీటి లక్ష్మీ శ్రీనారాయణ, కూతురు రాజేష్, పిట్ట ధర్మరాజు, దుమాల రాజ్ కుమార్, డి ఈ ఆనంద్, ఏ ఈ లక్ష్మి శ్రీ, అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ లత, రాము మరియు అధికారులు ఉన్నారు

## చందుర్తి మండలంలో వడగండ్ల వానేలరాలిన ధాన్యం

చందుర్తి ప్రభాతవార్త మార్చి 24:



చందుర్తి మండలంలో మంగళవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. చందుర్తి మండల కేంద్రంతో పాటు రామన్నపేట, తిమ్మాపూర్, ఆసిరెడ్డిపల్లి, మల్లిగిడ్డ బండపల్లి తో పాటు పలు గ్రామాలలో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వర్షం కురిసింది. వరి,మొక్క జొన్న వంటలు దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లో కాయలు గాలికి రాలిపోయాయి. పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు,వరి పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమం

**చందుర్తి ఎస్సై రమేష్**

చందుర్తి ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు, చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ ( మీకోసం పోలీస్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు, సామాజిక సమస్యలు, సైబర్ నేరాలు నేరాల నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఏపీకే యాప్ల ద్వారా జరిగే మోసాలకు ఎవరూ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్లను డౌన్లోడ్ చేయడం వలన వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు మోసగాళ్లకు వెళ్లిపోతున్నాయన్నారు, ఫోన్ ద్వారా ఓటీపీ లు అడిగే వారు, బ్యాంకు ఉద్యోగులమని చెప్పే మోసగాళ్లపై నమ్మకం ఉంచవద్దని, ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా యాప్ల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు,యువత గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు, ఇవి వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని దెబ్బతీసేలా చేస్తాయని హెచ్చరించారు. విద్య, ఉపాధి వైపు దృష్టి పెట్టి సక్రమమైన మార్గంలో ముందుకు సాగాలని కోరారు,గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు. మైనర్ లు డ్రైవింగ్ కు దూరంగా ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 24, ప్రభాతవార్త





ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ. రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారం భించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్‌కు, జి.హెచ్.ఎస్./ఆర్.డబ్ల్యూ.ఎ.(సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది ఉండకూడదని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారా డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.పిఎంఎస్‌యూ ఆర్‌వైఎజిహెచ్ఎఆర్.జివోవి.ఇన్‌లో, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు షూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ. మంచిర్యాల డి.మల్లేశం, ఎ డి ఈ కమర్షియల్ జి. మోహన్ రెడ్డి, ఎ డి ఈ మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలిజిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అవగాహనతోనే క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లిలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే సూక్ష్మ క్రిమి ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుందని వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తెమడ మరియు ఛాతి ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాధారణ రోగులకు ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందిస్తామని, మధ్యలో



చికిత్స ఆపడం వల్ల వ్యాధి ముదిరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జిల్లాలో నిర్వహించిన నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా 1,421 మందికి వ్యాధి నిర్ధారణ అయిందని, వారందరికీ ఉచితంగా చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, కిరణ్ కుమార్, అలేఖ్య, రాజగోపాల్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టానికి క్యాబినెట్ ఆమోదం

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం

## కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

న్యాయవాదుల రక్షణ చట్టానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట సంబరాలు నిర్వహించారు. లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సిఁగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినం దనీయమని



పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలను పంచు కుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తవటం సతీష్, సీనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి, పాత అశోక్, దిశెట్టి అంజయ్య, టిపిసిసి కార్యదర్శి ప్రకాష్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మాదాసి శ్రీనివాస్, వరలక్ష్మి, ముష్కే రవికుమార్, కాదాశి శేఖర్, పోయిల సాగర్, షాన్వాస్, మార్కాపురి తిలక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నాంపల్లి ఫౌండేషన్

**జూలపల్లి, ప్రభాతవార్త:** తెలుకుంట గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన పెరమండ్ల ఆంజనేయులు తల్లి ఇటీవల మృతి చెందిన పెరమండ్ల బుధమ్మ కుటుంబానికి నాంపల్లి చెంద్రమ్మ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం నాడు పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో అ కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ పాల్గొని, ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న ఫౌండేషన్ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాంపల్లి స్వామిని, ఫౌండేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



# బిఆర్ఎస్వి నాయకులు ముందస్తు అరెస్ట్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



విద్య రంగ సమస్యల పరిష్కారానికి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలు దేరుతున్న తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్వి నాయకులను మంగళ వారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకులు చీమల ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ప్రజాపాలన తీరు అని ప్రభుత్వాన్ని విమర్శించారు. వెంటనే విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, మంత్రుల కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో చీమల ప్రశాంత్ యాదవ్, పొన్నాల చక్రపాణి, నందగిరి భాస్కర్ గౌడ్, సయ్యద్ ఆఫ్రోజ్, అనిల్ తదితరులు ఉన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన కార్యక్రమం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని రైతు వేదికలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదల, సమర్థ నిర్వహణ పై రైతులకు, మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బస్టాండ్ నుండి రైతు వేదిక వరకు రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జల అధికారి ఆధ్వర్యంలో నీటి సంరక్షణ పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం భూగర్భ జలాల ప్రాధాన్యత, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకంగా రైతులకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి, భూగర్భ జల అధికారి నాగరాజు, అసిస్టెంట్ హైడ్రోజియోలాజిస్ట్ రవీందర్, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిన్‌లాండ్ కార్యక్రమానికి ఎంపికైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఫిన్లాండ్ లోజరిగే కార్యక్రమానికి ఇల్లంతకుంట ప్రభుత్వపాఠశాల ఉపాధ్యాయుడు వుడుత మహేశ్చంద్ర ఎంపికయ్యారు. ఫిన్‌లాండ్ దేశంలోని ప్రపంచ ప్రసిద్ధ టీచర్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌కు అర్హత పొందారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రోగ్రామ్‌కు మొత్తం 28 మంది టీచర్లు మాత్రమే ఎంపిక కాగా అందులో ఇల్లంతకుంట మండలము నుండి ఒక ఉపాధ్యాయుడు ఎంపిక కావడం గర్వంగా ఉందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అరుదైన పోటీతత్వ ఎంపిక జిల్లా విద్యా వ్యవస్థకు, రాష్ట్ర విద్యా శాఖకు గొప్ప గర్వకారణంగా మారిందన్నారు.

# వ్యవసాయ తైవాన్ పంపులను రైతులకు అందజేసిన ఏవో ప్రత్యూష

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జూలపల్లి నందు సబ్సిడీ తైవాన్ పంపులు జూలపల్లి మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి ,రైతులు అధిక దిగుబడి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రత్యూష, ఏఈఓ శ్రీవాణి, సీఈవో సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోచాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుకూరి అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరికొండ కొమురయ్య, వార్డు సభ్యులు ఎదుల్ల కనుకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, బొంగాని రమేష్, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి.**



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** గంజాయి మాదకద్రవ్యాల వినియోగం నేడు చాప కింద నీరుల పల్లె పల్లెకు విస్తరించాయని టీపీసీసీ సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాదు నుండి మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల నుండి గంజాయి, మాదకద్రవ్యాల సరాపర విచ్చలవిడిగా జరిగేదని, మత్తు పదార్థాలను అరికట్టాల్సిన అప్పటి ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వదిలేయడమే ప్రస్తుత దుస్థితికి కారణమని, నిన్నటి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు సైతం బీఆర్ఎస్ పెద్దల మత్తు పదార్థాల వినియోగాన్ని బహిర్గతం చేసిందని మండిపడ్డారు. తల్లిదండ్రుల కలల్ని సహకారం చేయాల్సిన యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ఇందులో అనేక కుటుంబాలు బడుగు, బలహీన వర్గాలు చెందిన వారేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి దందాను అరికట్టడానికి ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని, దీనిని ఒక సామాజిక రుగ్మతగా భావించి డ్రగ్స్ పై ఉద్యమించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, కవులు, కళాకారులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల పై ఉందని, అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ విద్యార్థులతో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా మానవహారం లాంటి కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం పెరిగేలా ఆయా పాఠశాలల యాజమాన్యాలు విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా, మెట్పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు కోసం నిరంతరంగా డిమాండ్ చేస్తూ వచ్చారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేశారు. సమాజంలో న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకే రక్షణ లేకపోవడం ఒక ఆందోళనకర పరిస్థితిగా మారిన నేపథ్యంలో, ఈ బిల్లు ఆమోదం న్యాయవాదులందరికీ ఒక పెద్ద ఊరటనిచ్చింది. న్యాయవాదుల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని, వారికి భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులు తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని మెట్పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షాతిరేకంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, సీనియర్ న్యాయవాది మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, ఏలాల మధుసూదన్ రెడ్డి, అలాల సత్యనారాయణ, ఎర్ర రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ బిల్లు త్వరలో చట్టంగా అమల్లోకి వచ్చి న్యాయవాదులకు పూర్తి రక్షణ కల్పించాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా హనుమాన్ మండప పూజ

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ లింబాద్రి,**





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** పట్టణంలోని వెంకట్రావ్ పేట్ గుట్ట వద్ద రెబ్బాస్ మహేష్ ఫామ్ హౌస్ లో హనుమాన్ మండప పూజ మంగళవారం ఘనంగా జరిగింది. 1 1వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ఆధ్వర్యం లో నిర్వహించిన హనుమాన్ మండప పూజ లో వేదమంత్రోచరణాల మధ్య ఆంజనేయుడికి పంచామృతాలు, జిల్లేడు ఆకులతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్ లు బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, మున్సిపల్ డీఈ నాగేశ్వర్ రావు, మేనేజర్ వెంకట లక్ష్మీ కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మైలారపు రాంబాబు లు హాజరై హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ దీక్ష పరులకు, భక్తులకు అన్న ప్రసాదం (భీక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగంలో రామగుండం దూకుడు..

= సౌర, థర్మల్ సామర్థ్యాల పెంపు
=వేసవి డిమాండ్ దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు
= సమృద్ధిగా బొగ్గు, ఆయిల్ నిల్వలు
= ఎన్టీపీసీ ఈ డి చందన్ కుమార్ సమంత

**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:** ఎన్టిపిసి మిలియన్ హాల్లో మంగళవారం పాత్రికేయుల సమావేశంలో రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో అదనంగా 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా అందు బాటులో ఉందన్నారు.వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ పెరగనున్నదని, దానికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. బొగ్గు, ఆయిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని స్పష్టం చేశారు.ఇప్పటికే 100 మెగావాట్ల ఫ్లోటింగ్, 10 మెగావాట్ల గ్రౌండ్ సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఉత్పత్తిలో ఉండగా, ఈ నెలలోనే 176 మెగావాట్ల (120 మెగావాట్లు గ్రౌండ్, 56 మెగావాట్లు ఫ్లోటింగ్) సౌర ప్రాజెక్టులు కమిషనింగ్‌కు సిద్ధమయ్యాయని తెలిపారు.గ్రిడ్ నుంచి ఫస్ట్ టైమ్ చార్జింగ్ కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.తక్కువ కార్బన్ ఉద్గారాల దిశగా బ్యాటరీ స్టోరేజ్ యూనిట్, కార్బనేటెడ్ బ్రిక్స్ తయారీ ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. పర్యావరణ నిబంధనల అమలులో భాగంగా ఎఫ్‌జీడీ వ్యవస్థ తెలంగాణ ప్రాజెక్టులో అమల్లో ఉండగా, రామగుండంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.సిఎస్ఆర్ నిధులు గతంలో రూ.7 కోట్ల నుంచి ఈసారి రూ.15 కోట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్, రామగుండం ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ మనీష్ అగర్వాల్, మెయింటెనెన్స్, అడ్మినిస్ట్రేషన్ జనరల్ మేనేజర్ అభిజిత్ దత్తా, ప్రాజెక్ట్స్ జనరల్ మేనేజర్ బినోయ్ జోష్ ,తెలంగాణ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డి.ఎస్. రావత్, మానవ వనరుల విభాగం సహాయ ప్రధాన మేనేజర్ బిజోయ్ కుమార్ సిక్దార్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన క్లబ్ అధ్యక్షులు తిరుపతి

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో శ్రీ కనకసోమేశ్వర లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అధ్యక్షులు రే వల్లి తిరుపతి, జోనల్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత నేత్రవైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవ చేయడం అని అలాగే విశేష స్పందన వచ్చిందని అలాగే విద్యార్థులకు పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు సుమారు 150 మంది కంటి వైద్య శిబిరానికి హాజరుకాక 60 మందిని కంటి వైద్య శిబిరానికి పంపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్, మెట్పల్లి అధ్యక్షులు శ్రీనివాసరావు నాగేష్ ముద్ద ౧ ప్రసాద్ గౌడ్, సర్పంచ్ చిట్టా లక్ష్మణ్, సభ్యులు రంగు రామగౌడ్ కో, మిల్క్ నవీన్ శ్రీనివాసరావు లక్పత్ రెడ్డి నాగిరెడ్డి నల్ల ప్రవీణ్ డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలి

**మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోదండ రామాయణంలో శ్రీరాముని కళ్యాణం ఏర్పట్ల కోసం పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ లింబాద్రి పరిశీలించారు. శ్రీరామనవమి కి ఏర్పాట్లు పూర్తి కావాలని మున్సిపల్ సిబ్బందిని చైర్మన్ ఆదేశించారు. శ్రీరాముని కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, కాజా అజీమ్, ముఖిమ్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, సానిటరీ జవాన్ ముజీబ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఓదెల మల్లన్న హుండీ ఆదాయం 45 లక్షల5 వేల628లు

**ఓదెల,ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో 27 ఆగస్టు 2025 నుండి 24 మార్చి 2026 వరకు హుండీ లెక్కింపు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ధర్మకర్తలు, భక్తులు, సేవా సమితి అలాగే పర్యవేక్షణాధికారి డివిజనల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో హుండీలు విప్పి లెక్కించగా ఏడు నెలలకు 45,05,628 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పోలీస్ సిబ్బంది సేవా సమితి సభ్యులు ఆలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# దేశ అభివృద్ధిలో ఇంజనీరింగ్‌ల పాత్ర కీలకం

సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**
దేశ అభివృద్ధిలో,ప్రాజెక్టుల నిర్మాణంలో ఇంజనీరింగ్ ల పాత్ర కీలకమని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. మంగళవారం అగ్రహారం జేఎన్టీయూ కాలేజీ లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్ విద్య అభివృద్ధికి ఎంత గానో కృషి చేశారనీ అన్నారు . ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం లో జేఎన్టీయూ కాలేజీ ని ఏర్పాటుచేసుకోవడం జరిగింద ని అని గుర్తుచేశారు.దేశ అభివృద్ధిలో ఇంజనీర్లు ఎంతో కీలక పాత్ర పోషిస్తారు అని తెలిపారు .రోడ్లు వేయాలన్న ప్రాజెక్టులు కట్టాలన్న కొత్త మిషనరీ తయారు చేయాలన్న ఇలా ప్రతి రంగంలో మనిషి నిత్య



జీవనంలో ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో మానవుల జీవనం సాఫీగా సాగడంలో ప్రతి చోట ఇంజనీర్ల యొక్క కృషి ఎంతో ఉంటుం దన్నారు .విద్యార్థులందరూ బాగా చదువుకొని దేశానికి గర్వకారణంగా నిలవాలని ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా గ్రూప్ బాధితులకు న్యాయం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**
సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితులతో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భం సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని , అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందన్నారు .2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ



ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందన్నారు . అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు, షర తులు పెడుతూ ఇబ్బంది పెడుతుందన్నారు. బాధితులకు వెంటనే ప్రభు త్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, సిపిఎం నాయకులు ఆడెపు రజిత, పోచమల్లు, గోవర్ధన్ సహారా బాధితులు బొడ్డు వీరేశం, నందం, లక్ష్మీపతి, నరేష్ , సదానందం, కవిత, సుజాత, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## బిఐఆర్డి మండలి సభ్యుడికి ఘనంగా సన్మానం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** బిఐఆర్ డి సభ్యులుగా ఎన్నికైన నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావును మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ అధ్యక్షతన గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాబార్డ్ అనుబంధ సంస్థ బ్యాంకింగ్ ఇనిస్ట్యూట్ రూరల్ డెవలప్మెంట్ లక్నో పాలక మండలి సభ్యుడిగా రవీంద్రరావును మరో రెండేళ్ల పాటు కొనసాగించడంపై బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికైనందుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ సహకార సంఘంలో గత 21 ఏళ్ల పాటు సభ్యులకు అందించిన సేవలకు ఫలితంగా డైరెక్టర్ పదవిని మూడవసారి పొడిగించారని తెలిపారు. కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా పదవీకాలంలో మెరుగైన సేవలు అందిస్తూ నష్టాల్లో ఉన్న వాటిని లాభాల బాటలో నడిపించినందున నాబార్డ్ సంస్థ తనకు తగిన గుర్తింపు అందించిందని అన్నారు. సహకరించిన రైతులకు, సహకార సంఘ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, పట్టణ అధ్యక్షులు వెంకట్ యాదవ్, నర్మాల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, నాయకులు గంధ్యాడపు రాజు, రాజేందర్, ఆంజనేయులు, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్, పిట్ల శ్రీమతి, దేవరాజ్, స్వామి, వహీద్ రాజేందర్ మల్లేశం అర్జున్ హైమద్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

మున్సిపల్ చైర్ పర్సన్ పరిశీలన

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి గారు పరిశీలించారు. సిరిసిల్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.బహిరంగ ప్రదేశాలు, మురుగు కాలువల్లో చెత్త వేయకూడదు. తడి, పొడి మరియు హానికరమైన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున,



ప్రజలందరూ తమ పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దార్ణం అరుణ లక్ష్మీ మ్నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి సహస్రకు ఆర్థిక సహాయం

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణం చెందిన అంబటి వేణు కూతురు సహస్ర అనారోగ్యం బాధపడుతున్న విషయాన్ని తెలుసు కొని వస్త్రా వ్యాపార సంఘం అధ్య క్షుడు దామోదర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ చేతులు మీదుగా 15 వేల నగదును అంద జేశారు.అంబటి సహస్ర లివర్ సంబంధిత వ్యాధితో బాధపడు తుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ రాజు,అశోక్ పాల్గొన్నారు

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**
మండల కేంద్రంలో కెజిబీవీ పాఠశాలను మరియు నమాపూర్ మోడల్ స్కూల్ లను సోమవారం జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నార లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల సమస్యల్ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి, లలిత,ఆశా జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం

**సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త:**




రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్లోపల్లి రాజు రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించకపోవడం మరియు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు పెండింగ్లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేప థ్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. విద్యా ర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని,వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా ర్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిరక్ష్య వైఖరి కొన సాగితే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా హాస్టల్ ఇన్చార్జి పూజ కార్తీక్ సిరిసిల్ల టౌన్ వైస్ ప్రెసిడెంట్ కేసరి శివ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫన్ కిషోర్ వంశీకృష్ణ సాయి నిఖిల్ అరుణ్ లావణ్య శృతి స్వాతి పావని నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోగత రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించిన చల్లూరి బాలవ్వ కుటుంబ సభ్యులను మండల గౌడ సంఘ సభ్యులు మంగళవారం పరామర్శించారు.జవహర్ పేట గ్రామానికి చెందిన ముత్యం బాలాగౌడ్ మరణించిన కుటుంబ సభ్యులు చల్లూరి భానుగౌడ్ కి 5 వేల రూపాయల నగదు అందించారు.బాలవ్వ మరణం బాధాకరం అన్నా రు.కుటుంబానికి తీరని లోటని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు బాలాగౌడ్ మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ రాజశేఖర్ గౌడ్,సాయగౌడ్,భాస్కర్ గౌడ్,రాజయ్య గౌడ్, దేవేందర్ గౌడ్,ముంజ భాస్కర్ గౌడ్,అనిల్ గౌడ్,అంజయ్య గౌడ్, ప్రదీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,సాయి గౌడ్, ముత్యం రాజు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి

**ముస్తాబాద్ ప్రభాతవార్త:**



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పడుతున్న సమస్యల పట్ల ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర ఉపాధ్యక్షులు మం దారాజు ఆధ్వర్యములో పంచాయతీ రాజ్ కమిషనర్కు వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా లాకవత్ మున్నా నాయక్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఉదయం, మధ్యాహ్నం సమయములో ఫోటో లు తీసేటప్పుడు సర్వర్ ప్రాబ్లం వలన చాలా సేపు సమయం వృథా అవుతుంది.ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ కు ఒక ప్రత్యే కమైన మొబైల్ ఫోన్ ను అందించాలని,జీతాలు కూడా సమ యానికి వేయా లని అన్నారు.ఈ కార్యక్రమములో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు లఖ వత్ మున్నా,కార్యదర్శి పసుల శేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు డేవిడ్, పరుశురాం లు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్నచూపా?

**ప్రభుత్వంపై దావ వసంత సురేష్ మండిపాటు**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదని, రైతులంటే ఈ ప్రభుత్వానికి చిన్నచూపు అని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. జగిత్యాల మండలం రూరల్ హైదర్పల్లి గ్రామంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె మొక్కజొన్న పంట కుప్పలను పరిశీలించి, రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల క్వింటాల్‌కు సుమారు 800 రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఎరువుల పంపిణీలో వైఫల్యం, నకిలీ విత్తనాల బెడదతో రైతులు ఇప్పటికే కుదేలయ్యారని, విత్తనాల ధరలు కూడా విపరీతంగా పెంచి రైతు నడ్డి విరిచారని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని వసంత సురేష్ విమర్శించారు. వర్షాల వల్ల నష్టపోయిన పంటకు పరిహారం కూడా అందలేదని అన్నారు. వరి పంటతో పాటు మొక్కజొన్నకు కూడా క్వింటాల్‌కు



500 రూపాయల బోనస్ ప్రకటించాలని, మద్దతు ధర 2,400 రూపాయలు చెల్లించాలని రైతుల పక్షాన ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ లు అంజయ్య, బుర్ర ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సోమిశెట్టి రాజేష్, పొడేటి అంజయ్య, లైశెట్టి శంకర్ బాధే భీమయ్య, ఒడ్నాల రాములు, ఇమ్మడి ఆదిరెడ్డి, లైశెట్టి నర్సయ్య బదినపెల్లి శ్రీనివాస్, గంగాధర్, దుబ్బరాజం బోనగని శేఖర్, లైశెట్టి గంగారెడ్డి, ఆకుల దుబ్బరాజం, భూమయ్య పొడేటి గంగన్న నర్షవ్వ నలువల అశోక్, లైశెట్టి చిన్న గంగారాం, పుప్పాల రాజం, లైశెట్టి శశి, దాసరి చిన్న గంగారాం, ప్రశాంత్ మధుకర్, చందు, రవి, మహేష్, కిషన్ , శేఖర్ రాకేష్ , నరేష్ , హరీష్ , సాగర్, ప్రవీణ్ రైతులు ఆకుల లక్ష్మి , లైశెట్టి వెంకటేష్, చిత్తారీ అశోక్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పురోగతికి తాను నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ గ్రామంలో మంగళవారం రోజున 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న రెండు మహిళా సంఘ భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామం దిశగా లక్ష్మీపూర్ మహిళా సంఘాలు తీసుకున్న నిర్ణయం జిల్లాకే ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. మహిళలు సామాజిక బాధ్యతలో ముందుండడం అభినందనీయమన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఏ టి సి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ సత్తిరెడ్డి, డీఈలు మిలింద్, సత్యనారాయణ, ఎమ్మార్వో వరదన్, ఆర్ఐ భూమయ్య, ఎంపీఓ రవి బాబు, ఏపీఎం రాజు, సత్తవ్వలతో పాటు మహిళా సంఘం సభ్యులు, గ్రామ, మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టాస్క పోరాట ఫలితమే తల్లి దండ్రులకు భరోసా చట్టం

**-టాస్క రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**-ముఖ్య మంత్రి చిత్ర పటానికి సీనియర్ సిటిజెన్ల పాలాభిషేకం**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యవర్గాలు రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితమే మంత్రి వర్గం ఆమోదం తెలిపిన తల్లి దండ్రులకు సర్కారు భరోసా చట్టం అని టాస్క రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళ వారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఖితెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటి అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్ 2026 బిల్లును మంత్రి వర్గం ఆమోదించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాలాభిషేకం చేశారు. టాస్క జిల్లా కా ర్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ బిల్లు పరిధిలోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులను తీసుకు రావడం టాస్క తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రము లోని దాదాపు 10.50 లక్షల మంది ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఈ చట్టం పరిధి లోకి వస్తారని, తల్లి దండ్రులకు కుమారుడు లేకపోతే ఉద్యోగం చేస్తున్న కూతుర్లు వారిని పోషించాల్సి ఉంటుందని, కొడుకు మరణిస్తే ఉద్యోగి అయిన కోడలు పోషించాలని, కోడలు ఉద్యోగి కాని పక్షంలో కొడుకు కు వచ్చే పెన్షన్ నుంచి అత్తా మామలకు కొంత ఇవ్వాల్సి ఉంటుందని, జిల్లా స్థాయిలో కలెక్టర్ దీనిని అమలు చేస్తారని, అక్కడ న్యాయం జరుగక పోతే రాష్ట్ర స్థాయిలో కమిషన్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టం అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తమ టాస్క తరపున ముఖ్య మంత్రి ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథ మ్, రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్, జీ ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పూసాల అశోక్ రావ్, ఆర్గనైజ్ కార్యదర్శులు సత్యనారాయణ, ఎం. డి. యాకూబ్, జిల్లా ప్రతినిధులు కరుణ, ఎం. డి. ఇక్బల్, సయ్యద్ యూసుఫ్, నారాయణ, బ్రహ్మయ్య, డివిజన్ ప్రతినిధులు పబ్బా శివానందం, వొజ్జల బుచ్చి రెడ్డి, పట్టణ ప్రతినిధులు సింగం గంగాధర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా కోర్టు, సబ్ కోర్టుల్లో**

**బాంబ్ డిస్పోజల్ టీం, పోలీసు జగిత్యాల ప్రత్యేక తనిఖీలు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు, సబ్ కోర్టు ప్రాంగణలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం బాంబ్ డిస్పోజల్ టీం, పోలీసు జగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది.





తనిఖీల సమ యంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, మరియు కోర్టుల పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యక తనికి నిర్వహించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలి పారు. ఈ తనిఖీల్లో, బాంబ్ డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ ంది పాల్గొన్నారు.

## ఈనెల 28న జాతీయ మెగా లోక్ అదాలత్

**-రాజీతో కేసులను పరిష్కరించుకోండి**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జాతీయ మెగా లోక్ అదాలత్ ఈనెల 28 నిర్వహించబడుతున్న సందర్భంగా, రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించు కోవాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. రాజీ మార్గమే రాజమార్గమని, జుడిషియల్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. కాబట్టి తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను వ్యతిరేకిద్దాం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



పట్టణంలోని నలంద డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రముఖ న్యాయ వాది ప్లాస్టిక్ వస్తువుల వ్యతిరేక ఉద్యమకర్త శ్రీ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యజీవితంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన కలిగే నష్టాలను, వాటి వలన కలిగే ప్రాణాంతక వ్యాధులను గూర్చి వివరించారు. పండుగలు వేడుకలలో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా ఆపివేయాలని, భావి పౌరులైన మీరు రాబోయే శ్రీరామ నవమి వేడుకల నుండి ఈ ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఆశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల తయారీని కూడా ప్రభుత్వము పూర్తిస్థాయిలో నిషేధించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ శ్రీపాద నరేష్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, చల్ల లక్ష్మణ్, కామర్స్ అధ్యాపకులు జూపాక మనోహర్ పాల్గొనడం జరిగింది.

# పంటల సంరక్షణపై దృష్టి

**రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ గారు తిర్మలాపూర్ రైతు వేదికలో పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధిక యూరియా వినియోగం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై వీడియో ద్వారా రైతులకు వివరించారు. భూమి సారాన్ని కాపాడుకోవాలంటే సమతుల్య ఎరువుల వినియోగం అవసరమని సూచించారు. అలాగే మల్బరీ సాగు పద్ధతులు, వరి పంటలో చీడపీడల నివారణ, మామిడి తోటల సంరక్షణపై శాస్త్రవేత్తలు సమగ్రంగా మార్గనిర్దేశనం చేశారు. అనంతరం రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చ నిర్వహించి తమ సమస్యలకు పరిష్కారాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పి. జ్యోతి, తిర్మలాపూర్ సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ ప్రశాంత్, ఏఈఓలు గ్రీష్మ, రాజేష్, తేజస్విని, శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సాధికారతకు "షీ లీడ్స్ 2026"

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

మహిళా పోలీసు అధికారులలో నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష      ్యంతో కమిషనరేట్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం షీ లీడ్స్ 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజ రక్షణలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేవలం అధికారం కోసం కాకుండా, రక్షణ, సేవా భావంతో బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఈ సదస్సులో పలు ఆసక్తికరమైన అంశాలపై చర్చలు , అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ కలాం మహిళా అధికారుల్లో మనోధైర్యాన్ని నింపే విధంగా ప్రసంగించారు. శ్రీమతి దీప్తి పోషకాహారం, ఆహార నియమాలు, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఏసీపీ వి. మాధవి బాధితులు, నిందితులు , ఆందోళనకారుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా అధికారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసి, అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, ఏసీపీ లు మాధవి వేణుగోపాల్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , కిరణ్ కుమార్ కమిషనరేట్‌కు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గ్యాస్ సరఫరాలోనిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## గృహ వినియోగదారులకు ఇబ్బందులు రావొద్దు

## కలెక్టర్ చిత్రా మిశ్రాగ్యాస్ గోదాంలో తనిఖీలు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో మంగళవారం ఆకస్మిక చేశారు. గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన, గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. స్టాక్ నిలువలు, బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మి      శ్రీ కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉన్నారు.




# పారదర్శకమైన ఓటరు జాబితా కోసమే ఎస్.ఐ.ఆర్‌రాజకీయ పార్టీలు

## సహకరించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణను ఎన్నికల సంఘం చేపట్టిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇందుకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించుకునే బి.ఎల్.ఎల పాత్ర కూడా కీలకమన్నారు. 1951 నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ      శ్రీ కిరణ్, ఆర్డిఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ లో ఎన్సిసి శిబిరం..

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

విద్యార్థులకు దేశభక్తి పట్ల ఆసక్తిని పెంపొందించాలని అప్పుడు వారు బాధ్యతయుతంగా వ్యవహరిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి ఎన్సిసి శిబిరంలో శిక్షణ పొందుతున్న కెడెట్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి నైతిక విలువల పట్ల కనీస అవగాహనతో పాటు వాటిని అమలుపరిచే విధానాలను తెలుసుకోవాలని సూచించారు. విధేయతతో ప్రవర్తించాలని, ఏకాగ్రతతో పనులను చేపట్టాలని తోటి వారితో ప్రేమ ఆప్యాయలతో మెదలాలని, ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించాలన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఎన్సిసి క్రెడిట్లకు ప్రత్యేకత ఉందని, ఎన్సిసి మార్గదర్శకాలను పాటిస్తూ శిక్షను ఇప్పిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో సుమారు 150 మంది విద్యార్థులకు శిక్షణతో పాటు భోజన వసతిని కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా అత్యంత నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు యజమాన్యానికి కృతజ్ఞత తెలిపారు. ఎన్సిసి అధికారులు సైతం చక్కటి వసతులను కల్పించిన నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 28న జాతీయ లోక్ అదాలత్

*కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే రాణి ఒక ప్రకటన మంగళవారం తెలిపారు. ఈ లోక్ ఆధాలత్ లలో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీకి సంబంధించిన కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. వాటిలో మోటారు ప్రమాద కేసులు, చెక్ బౌన్స్, ఫ్యామిలీ సంబంధించిన కేసులతోపాటు ఇన్సూరెన్స్ కేసులు, బ్యాంకు కేసులు, రాజీచేయదగిన సివిల్, క్రిమినల్ కేసులను ఇరు పార్టీల రాజి ద్వారా పరిష్కరించునున్నట్లు జడ్జి తెలిపారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ ఆదాలత్ లే సరియైన మార్గమని, వాటిని ఆశ్రయించి కక్షి      దారులు వారిపై కేసులు తొలగించుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో కేసులు రాజీ ద్వారా పరిష్కరించు కోవాలనుకునేవారు న్యాయ సేవాధికార సంస్థలను, పోలీసులను ఆశ్రయించి కేసులు పరిష్కరించుకోవచ్చని జడ్జి ఈ సందర్భంగా తెలిపారు.

# కరీంనగర్ వార్త

# బీఆర్ఎస్ కు మరో షాక్

## కాంగ్రెస్ లో చేరిన కొత్తపల్లి సర్పంచ్ శోభారాణి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తిమ్మాపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలింది. ఇటీవలనే బీఆర్ఎస్ కు చెందిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ సూరం స్వప్న తన భర్త మహేందర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు పర్లపల్లి గ్రామానికి చెందిన మరో ముగ్గురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి



శోభారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన కార్యాలయంలో శోభారాణికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుండటం, నిధుల మంజూరులో ఎలాంటి వివక్షత చూపించకపోవడం వంటి చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని, బీఆర్ఎస్ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. మూడున్నర కోట్ల రూపాయల నిధులతో డ్రైనేజీ, మంచినీటి పథకం పనులను వచ్చే ఏప్రిల్ మాసంలో చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే వెల్లడించారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం పెంచాలని, అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్ శోభారాణిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, కవ్వంపల్లి యువ సేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా నాయకుడు పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగంచేసుకోవాలి..

## సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, సంపత్

*మానకొండూర్, ప్రభాతవార్త:*

ప్రభుత్వం నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ నగర్, వన్నారం గ్రామ సర్పంచ్ లు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి సంపత్ అన్నారు. మంగళవారం మండలంలోని శ్రీనివాస్ నగర్ , వన్నారం గ్రా్నమలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపెల్లి సంపత్, ఉపసర్పంచ్ మేకల మహేందర్, భాకరపు రాములుతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. పశువైద్య శిబిరంలో 424 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్. అరవింద్ రెడ్డి, డాక్టర్ సుస్మిత, సిబ్బంది రఫుల్ల, విజయలక్షి      శ్రీ, మమత, సంధ్య రాణి, పోచయ్య, కనకయ్య, కిరణ్, అనిత వెంకటయ్య, మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్, అరున్ సాగర్, రైతులు పాల్గొన్నారు.



## మిన్నంటిన డంపింగ్ యార్డ్ వ్యతిరేక దీక్షలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని రంగాపూర్, రాంపూర్ గ్రామాల పరిధిలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజల పోరాటం ఉధృతమవుతోంది. రెండో రోజుకు చేరుకున్న ఈ నిరసన దీక్షలు మంగళవారం హుజూరాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ఉద్రిక్తంగా కొనసాగాయి. ఈ దీక్షల్లో సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి జయన్న ఫౌండేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి



మాట్లాడుతూ... వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పేరుతో ఈ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు. ప్లాంట్ నుంచి వచ్చే కాలుష్యం వల్ల 15 కిలోమీటర్ల మేర ప్రజలు శ్వాసకోశ, అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. భూసారం పూర్తిగా దెబ్బతిని, ఈ ప్రాంతంలో పంటలు పండని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. భూగర్భ జలాలు కలుషితమై భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు మౌనంగా ఉండటం శోచనీయమని జైపాల్ రెడ్డి విమర్శించారు. పార్టీల ప్రాతిపదికన కాకుండా, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఏకమై ఈ ప్రాజెక్ట్ రద్దయ్యే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాల సర్పంచ్ లు కల్వల సంపత్, అన్నాడి మాధవి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ లు పాకాల నారాయణ రెడ్డి, కేసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు యాళ్ల రాజేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు కేశవేణి మోహన్, గుడిపాటి చందు, గ్రామస్తులు రజనీకర్ రెడ్డి, హరీష్, కేశవేని బుచ్చిమల్లు, ఇంద్రసేనారెడ్డి, కమల్, ఊరడి ధర్మారెడ్డి, బొక్కల రాజు, రత్నాకర్ రెడ్డి, బొక్కల వీరారెడ్డి, ఉరటి రాజు, గోపిడి రాజిరెడ్డి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన ఉండాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ డేటా టెక్ ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, కంప్యూటర్ నిపుణుడు సత్య కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో టూల్స్ అవేర్నెస్, ఇండస్ట్రీ స్కిల్ రిక్వైర్ మెంట్స్ అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ... కంప్యూటర్ పరిజ్ఞానముతో సంక్లిష్టమైన సమస్యలను సులభముగా పరిష్కరించవచ్చన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, కంప్యూటర్ విజన్, మిషన్ లెర్నింగ్, డీప్ లర్నింగ్, డేటా సైన్స్ మొదలగు విషయాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆధునిక కాలంలో కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగం అన్ని రంగాలలో ఉన్నదన్నారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ... కళాశాలలో ఐడియా ల్యాబ్ విద్యార్థులు తమ ఆలోచనలను ప్రయోగ రూపంలో ఆచరణలో పెట్టవచ్చున్నారు. విద్యార్థుల ఆవిష్కరణలో ప్రోత్సహించేందుకు కళాశాల అన్ని విషయాలలో తోడ్పడుతుందన్నారు. ఏఐఎంఎల్ విభాగాధిపతి డీన్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ రావు మాట్లాడుతూ... విద్యార్థులకు శిక్షణతో పాటు పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలను బోధిస్తామన్నారు. ఈ కార్యశాలలో డేటా టెక్ ఏఐ శిక్షకులు నీలకంఠ, జస్వంత్ ప్రేమ్ కుమార్, అధ్యాపకులు రవి, సుభద్ర, అవనికేత్, పద్మ రాధిక, జగమల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హుజురాబాద్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం, ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్



డిప్యూటీ, డీఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ టిబి రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. టిబి రోగులకు ప్రభుత్వం ఉచిత వైద్యంతో పాటు, పోషకాహారం కోసం ఆర్థిక సహాయం కూడా అందిస్తోందని అన్నారు. టిబి రోగులకు అండగా ఉందాం, వివక్షను రూపుమాపుదాం అని అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, చెల్పూర్ పి.హెచ్.సి డాక్టర్ తులసిదాస్, బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెచ్ఈఓ విజేందర్ రెడ్డి, ఎస్.టి.ఎస్ శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, హెల్త్ విజిటర్లు నిషాంత్, సత్యం, ఇంపాక్ట్ ఇండియా కోఆర్డినేటర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి హాజరు కావాలని మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్ పర్సన్ లను ఆహ్వానించిన దేవస్థానం చైర్మన్..

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో జరుగబోయే సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్



(దిలీప్), జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానంద్ద లకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను జ్ఞాపికను దేవస్థానం చైర్మన్ ఇంగ్లే రామారావు, ఆలయ ధర్మకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పక్షాన పరిశుద్యం, భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి విషయంలో మరే విషయాలలోనైనా మేము మా పాలకవర్గం రాజకీయపార్టీలకు అతీతంగా అందుబాటులో ఉండి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ నివారణ పై అవగాహన ర్యాలీ..

కమలాపూర్: ప్రభాతవార్త.

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. "మనం క్షయను అంతం చేయగలము" (ఎస్ వి కెన్ ఇండ్ టి.బి) అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించారు. అవగాహన ర్యాలీ స్థానిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని వైద్యులు జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సిబ్బంది ప్లకార్డులతో ప్రదర్శన చేస్తూ, క్షయ వ్యాధి లక్షణాలు నివారణా మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, క్షయ వ్యాధిని క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. డాక్టర్ మాధవి, డాక్టర్ మానస మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు, మందులు, నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా రోగులకు పౌష్టికాహారం కోసం ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నట్లు వివరించారు. క్షయ నోడల్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్.ఈ.ఓ రవీందర్, హెల్త్ సూపర్ వైజర్లు వెంకటరమణారెడ్డి, అమృత మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, వారిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ మాధవి, డాక్టర్ మానసలతో పాటు హెచ్.ఈ.ఓ రవీందర్, హెల్త్ సూపర్ వైజర్లు వెంకటరమణా రెడ్డి, అమృత, స్టాఫ్ నర్సులు ప్రమీల, సుమేరా, సరిత, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, రాము, రవీందర్, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## వడదెబ్బతో గీత కార్మికుని మృతి.....

వీణ వంక,ప్రభాత వార్త:

వీణ వంక మండలం నల్లగొని సారయ్య (59)అనే గీత కార్మికుడు సోమవారం వృతి లో భాగంగా తాటి వనములో తాటి చెట్లు ఎక్కి ఇంటికి చేరుకొన్న తర్వాత ఎండ వేడిమీ అస్వస్థతకు గురి కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అదే రోజు రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మృతు నీ కుమారుడు కుమారస్వామి తెలిపారు .మృతుని కుటుంబాన్నీ ప్రభుత్వం ఆర్థిక ఆదుకోవాలని గౌడ సంఘం కులస్థులు కోరుతున్నారు

## లేబర్ కోడ్ లు, వి బి జి రాంజీ బిల్లులను రద్దు చేయాలి:

## సిఐటియు డిమాండ్..

కమలాపూర్: ప్రభాత వార్త.

కార్మికులను యజమానులకు కట్టుబానిసల్లాగా మార్చే 4 లేబర్ కోడ్ లను, ఉపాధి కూలీలకు పోట్టను కొట్టే వి బి జి రాంజీ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాలలో రద్దు చేయాలని ఆల్ హామాలి వర్కర్స్ యూనియన్, సిఐటియు మండల అధ్యక్షులు దాసరి రవీందర్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు శనిగరపు పురుషోత్తం లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక ఏండ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం ఫలితాలు కార్మిక హక్కులు



ఎ ౖ ఋ త ́ ౢ ం కాలరాయపడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "కార్మికుల హక్కులను కాలరాయడం మానుకోండి, మా పోరాటం ఆగదు" అని వారు హెచ్చరించారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం రోజున పోలీసులు జమ్మికుంట పట్టణంలో పెట్రోలింగ్ చేస్తుండగా పట్టణంలోని గణేష్ నగర్ వద్దకు చేరుకోగానే జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఉడాడి కుమార్, దుగ్యాల ఓదెలు అనువారు తమ ట్రాక్టర్లు టీఎస్ 03 ఈఎల్ 3385, ట్రాలీ నంబర్ టిజీ 02 సి 6018 , టీఎస్ 02 ఈఎక్స్ 7446, ట్రాలీ నంబర్ టిఎస్ 02 ఈఎక్స్ 7447 గల ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా మానేరు వాగు నుండి రవాణా చేస్తూ ఉండగా పట్టుకొని ట్రాక్టర్లని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు

# యూజీడీ పనులపై విచారణ జరపాలి

**నాసిరకం పనుల కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలి**

**జీతాలు చెల్లించకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడి**



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులతో చేపట్టిన పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, విచారణ పూర్తయ్యే వరకు బిల్లుల చెల్లింపులను నిలిపివేయాలని కోరారు.సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్, కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ రూ.13.70 కోట్ల వ్యయంతో ఏడు ప్యాకేజీలుగా టెండర్లు పిలిచిన యూజీడీ పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కాంట్రాక్టర్లు సిండికేట్‌గా ఏర్పడి అతి తక్కువ శాతంతో పనులు దక్కించుకున్నారని, దీనికి అధికారులు సహకరించినట్లు పేర్కొన్నారు.నిబంధనల ప్రకారం ఆర్సీసీ పైపులు ఉపయోగించి నాణ్యతతో పనులు చేయాల్సి ఉండగా, మట్టి పైపులు వాడి నాసిరకం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు సాగడంతో ప్రజా ధనం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సీడీఎంఏ మార్గదర్శకాల ప్రకారం ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులు కార్మికుల జీతాలు, అత్యవసర అవసరాలకు వినియోగించాల్సి ఉండగా, వాటిని డ్రైనేజీ పనులకు మళ్లించడం తగదన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, కార్పొరేషన్‌లో 125 మంది కార్మికులకు ఈ నెల 24వ తేదీ వరకు జీతాలు చెల్లించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే జీతాలు చెల్లించకపోతే ఈ నెల 26న మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో గోశిక మోహన్, మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రేణిగుంట్ల ప్రీతం, తొడుపునూరి రమేష్, రాణవేణి సుధీర్, ఆసాల నవీన్, శనిగరపు తిరుమల, సాధుల శివ, పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల భద్రతకు చట్టం.. సీఎం నిర్ణయానికి హర్షం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**న్యాయవాదుల భద్రత కోసం తీసుకొచ్చిన న్యాయవాదుల రక్షణ బిల్లును తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించి, అసెంబ్లీలో పాస్ చేయడంపై సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గతంలో హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు నాగమణి, వామన్ రావులను దారుణంగా హత్య చేయడం, ఇతర న్యాయవాదులపై దాడులు జరగడం వంటి ఘటనలతో న్యాయవాదుల్లో భయం నెలకొన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో న్యాయవాదులకు రక్షణ కల్పించాలని పలు బార్ అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును మంత్రి మండలి ఆమోదించి, అసెంబ్లీలో పాస్ చేయించడం శుభ పరిణామమని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గ సభ్యులకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు ఆవుల లక్షి   మ్రరాజం, ఆలూరి శ్రీనివాసరావు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, పడాల శ్రీరాములు, వోడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్, కోడం అజయ్, పెగడ శ్యామ్ సుందర్, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, చీకటి సంతోష్ కుమార్, అంబాల రాజు, వడ్లకొండ రవికిరణ్, మాదూరి పృథ్వీ, బొబ్బిలి శ్యాం, వేముల స్నేహ, రుద్రారపు శ్యాం సుందర్, మందల రమేష్, అడ్వకేట్ క్లర్కులు అశోక్, గండి శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించకపోతే...ఏప్రిల్ 8 నుండి నిరవధిక సమ్మె

**ఉమ్మడి జిల్లా జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 8 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు హెచ్చరించారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సంస్థల్లోని 23,667 మంది ఆర్టిజన్లకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2016కు ముందు అర్హత ఉండి గుర్తించని వారందరినీ ఆర్టిజన్లుగా పరిగణించాలని, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 26, 30 తేదీల్లో డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నా, ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటావార్పు




నిర్వహిస్తామని తెలిపారు. ఏప్రిల్ 7న వరంగల్ ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడుతామని వెల్లడించారు. అలాగే పాలకుర్తి మండలం బసంత్ నగర్ ఏఈ మాభాల ప్రసాద్ ఆర్టిజన్ కార్మికుడు గడ్డం జయదేవ్‌ను వేధిస్తున్నారని, ఆయనపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూనియన్ నాయకులు ఖలీమోద్దీన్, కృష్ణారెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారంలో అధికారులు నిరక్ష   ్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, కన్నాల పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన



విన్నపాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో స్లాట్ బుకింగ్ విధానం సజావుగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యాలయాల్లో పాత సామాగ్రిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెల్లడిం చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందిం చాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ సునీత, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోండి

**యూనియన్ అధ్యక్షుడు నెలకంటి రాము**



**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:**రామగుండంలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో నెల రోజుల క్రితం విధులను నిలిపివేసిన ఏడుగురు కాంట్రాక్టు కార్మికులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని ఆర్ఎఫ్‌సీఎల్ అలైడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నెలకంటి రాము డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లోని టెక్నికల్, బ్యాగింగ్ విభాగాల్లో పనిచేస్తున్న ఈ కార్మికులు సంస్థ ప్రారంభం నుంచే సేవలందిస్తున్నారని తెలిపారు. అయితే నెల రోజుల క్రితం ఆకస్మికంగా నిలిపివేయడంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని పేర్కొన్నారు.మానవతా దృక్పథంతో స్పందించి సదరు కార్మి కులను యథావిధిగా విధుల్లోకి తీసుకోవాలని యూనియన్ కోరింది.లేదంటే 15 రోజుల్లోగా సమస్య పరిష్కారం చేయకపోతే మిగతా 900 మంది కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యలకు ముగింపు పలకవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యమని, లోక్ అదాలత్ లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పుగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల సమన్వయంతో పరిష్కారం జరుగుతుందని తెలిపారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ, వైవాహిక సమస్యలు, బ్యాంకు బకాయిలు, విద్యుత్ చౌర్యం వంటి కేసుల పరిష్కారానికి ఇది మంచి వేదికని వివరించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని పోలీస్ అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. రాజీ మార్గం ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.



# రామగుండం తహసీల్దారు బదిలీ

**కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న అధికారి ఎవరు?**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం తహసీల్దారుశ్రీపాద ఈశ్వర్ బదిలీతో స్థానికంగా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం విధుల్లో ఉన్న తహసీ ల్దారును ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర ప్రాంతానికి బదిలీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తదుపరి తహసీల్దారుగా ఎవరు బాధ్యతలు స్వీకరించనున్నారన్న అంశంపై స్పష్టత కోసం స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు. కొత్త అధికారిని నియమించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా, రెవెన్యూ పరిపాలనలో కీలకమైన తహసీల్దారు పదవి ఖాళీ కావడంతో భూమి సంబంధిత సేవలు, ధృవపత్రాల జారీ, ఇతర పరిపాలనా వ్యవహా రాలపై తాత్కాలిక ప్రభావం ఉండే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.త్వరలోనే కొత్త తహసీల్దారు నియామకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది.

# గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

**కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో 10 లక్షల రూపాయల ఈ.జీ.ఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో నిధులు మంజూరైనట్లు ఈ సందర్భంగా తెలిపారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజేందర్, సతీష్,



రాధతో పాటు కాంగ్రెస్ నాయకులు నరసయ్య, మధునయ్య, కారోబార్ శ్రీనివాస్, సిబ్బంది కనకయ్య తదితరులున్నారు.




# సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటా

## రైతులు ఆందోళన చెందవద్దు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



చొప్పదండి నియోజకవర్గం లోని రైతులెవరు ఆందోళన చెందవద్దని చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు మంగళవారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈఎన్సీ రమేష్ బాబును హైదరాబాదులో కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మర్యాదపూర్వకంగా కలిశారు గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వర్ధకాలువకు నీటిని విడుదల చేయాలని ఈఎన్సీ ని ఆదేశించారు మంత్రి ఆదేశాల మేరకు గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు హామీ ఇచ్చారు రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని వరద కాలువకు నీటి విడుదల చేయడానికి ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు

## బిజెపి కార్యకర్తలకు శిక్షణ తరగతులు

చొప్పదండి ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా శాఖ ఆదేశాల మేరకు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల , పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రశిక్షణ శిబిరాన్ని చొప్పదండి పట్టణం లోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు సోమవారం ప్రారంభించిన శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిసాయి.రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఏడు అంశాలపై వక్తలుగా వచ్చి వాళ్ళ అమూల్యమైన సందేశాన్ని అందించి చొప్పదండి మండల పట్టణ బిజెపి శ్రేణులలో నూతన ఉత్సాహం నింపి మొదటి వక్తగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి చరిత్ర వికాసం గురించి, ఈ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త బూతు స్థాయి నుండి ప్రతిష్టంగా పనిచేయాలని కోరారు ,రెండవ వక్తగా బత్తుల లక్ష్మీ ్మనారాయణ గారు కార్య విస్తరణ గురించి,మూడవ వక్తగా కన్నబోయిన ఓదెలు గారు సైద్ధాంతిక భూమిక గురించి,నాల్గవ వక్తగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి అంత్యోదయ కాలంశం గురించి ఐదవ వక్తగా చేపూరి సత్యనారాయణ సోషల్ మీడియా కాలంశం గురించి,ఆరవ వక్తగా తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ కార్య పద్ధతి కాలంశం గురించి,ఏడవ వక్తగా కరండ్ల మధుకర్ బూత్ నిర్వహణ మన్ కీ భాత్ కాలంశం గురించి క్లుప్తంగా వివరించి నారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ గారు జిల్లా కౌన్సిల్ మెంబర్లు శక్తి కేంద్ర ఇన్చార్జిలు సీనియర్ నాయకులుబూత్ అధ్యక్షులు బూత్ కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు అంతా కలిసి సహ పంక్తి భోజనం చేశారు

## గొర్రెగుండం లో ఫ్లోరైడ్ రహిత వాటర్ ప్లాంట్ ప్రారంభం

మల్యాల /ప్రభాతవార్త



ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటి ఆధ్వర్యంలో మనోస్ యూనిదాస్ స్పెయిన్ వారి ఆర్థిక సహాయంతో మల్యాల మండలం గొర్రగుండంలో మంగళవారం ఫ్లోరైడ్ రహిత మంచి నీటి పథకం లో భాగంగా వాటర్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ సుంకే అంజలి లచ్చయ్య, సంస్థ సుపీరియర్ మదర్ అన్సీ తో కలిసి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సురక్షి త మంచి నీరు త్రాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని, గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రతి రోజు వాటర్ ప్లాంట్ ద్వారా నీటిని వాడాలని వారు కోరారు, ప్రజల ఆరోగ్యమే సంస్థ ధ్యేయమని ,గ్రామాలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిసా సిస్టర్ ఎలిసి,సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్,మోనిక మెరుగు అనిల్, ఉప సర్పంచ్ ఎడ్ల మమత లచ్చయ్య వార్డ్ మెంబర్ లుసుంకే నర్సయ్య, భైరవేణి పద్మ శంకరయ్య మడుగుల మల్లయ్య. కారోబర్ గంగాధర్ పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు అన్న ప్రసాదం

రామడుగు ప్రభాతవార్త :



రామడుగు మండల కేంద్రం లో హనుమాన్ స్వాములకు గ్రామ సర్పంచ్ మొయిజ్ మంగళవారం నాడు స్థానిక శాపురం గుడి వద్ద హనుమాన్ మాల ధరించిన స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. భక్తి, మానవత్వం,మతాల కంటే గొప్పవని ఆయన చాటిచెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తాయని, అందరూ ఐక్యంగా ఉండాలని స్వాములు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తబృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన చెక్కు అందజేత

### ప్రతి ఒక్కరూ పిఎంజెబివై బీమా చేపించుకోవాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ తుంగూరు శాఖ వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు.బ్యాంకు ఖాతాదారుడు అప్పల మల్లేశం ఇటీవల మరణించగా వారికి పి ఎం జె బి వై ద్వారా పొందిన బీమా చెక్కును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారి చేతుల మీదుగా వారి భార్య అప్పల గంగవ్వ గారికి బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు పి ఎం జె బి వై మరియు పీఎం ఎస్బివై చేయించుకోవాలని బ్యాంకు లు ఆర్థికంగా సహాయపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బీర్పూర్ సర్పంచ్ హరీష్ తుంగూర్ సర్పంచ్ రాజగోపాల్ రావుమాజీ కే డి సి సి మెంబర్ ముప్పాల రామచంద్ర రావు, మరియు పిఏసిఎస్ సెక్రటరీ తిరుపతి అన్ని గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలుగా వేముల ఉమారాణి

మల్యాల/ ప్రభాతవార్త



మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ , సామాజిక సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆధ్యాత్మిక పరురాలైన జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త వేముల ఉమారాణి తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులయ్యారు, ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియామక పత్రాన్ని అందజేశారు, అంతేకాకుండా, హైదరాబాదులో జరిగిన తెలంగాణ పద్మశాలి సంఘం, తెలంగాణ చేనేత రాష్ట్ర ఐక్య సమితి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు ఉమారానికి నియామక పత్రం తో పాటుగా ఉగాది పురస్కార మేమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా,చిన్న వయసులోనే జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, సమాజం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు విశిష్ట సేవలను అందిస్తున్న ఉమారాణి సేవల పట్ల పలువురు అభినందించారు, ఇదిలా ఉండగా పద్మశాలి ముద్దుబిడ్డ ఆధ్యాత్మిక,సామాజికపరురాలైన ఉమారానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు పద్మశాలి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు,

## నిన్న హామీ ఇచ్చారు నేడు నెరవేర్చారు

### రైతన్నకు తోడుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:



ఎలాంటి సమస్య అయినా సరే అడగగానే తీర్చే నాయకులున్నంత కాలం అభివృద్ధి పరుగులుపెడుతుంది అనడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరే సాక్ష ్యం అని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. మహేష్ మాట్లాడుతూ.. రైతుల కోరిక మీద మొక్కలు కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొనుగోలు కేన్నద్ర ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరిగిన రైతులు నష్టపోకుండా ఉండాలనే సదుద్దేశంతో 24 గంటల్లోనే కరీంనగర్ జిల్లాలోనే ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కు కేటాయించడం ఎమ్మెల్యేకు రైతుల పట్ల చొప్పదండి నియోజకవర్గం పట్ల ఉన్న ప్రేమ కు నిదర్శనంగా నిలిచింది అని అన్నారు.ఒక రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వాడిగా కొనుగోలు కేన్నద్ర ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి మండల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎలాంటి అవస్థలు పడకూడదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తమకు తెలియజేయాలని నిత్యం రైతులకు వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చైర్మన్ మహేష్ తెలిపారు.

## వెధిర లో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

రామడుగు: ప్రభాతవార్త :



రామడుగు మండలం వెధిర గ్రామ పరిధిలోని పోచమ్మ వాడ కాలనీలో ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ మదర్ అనీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, ఉపసర్పంచ్ దుద్యాల రాజిరెడ్డి, సొసైటీ ప్రతినిధులు సిస్టర్ జీసస్, మర్రి మల్లేశం, న రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,రూప, స్రవంతి, మోనిక, రమేష్ లతో పాటుగా పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నాం

**-మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**-15 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతోందనీ,పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయనీ వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో ఉన్న మున్సిపల్ పార్కు వద్ద సందర్శకులు, ప్రజల సౌకర్యార్థం రూ. 15 లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పార్కుకు వచ్చే వేలాది మంది సందర్శకులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. నాణ్యతతో



కూడిన నిర్మాణాన్ని గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజీలు, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యాలతో పాటు ఇలాంటి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆయన వివరించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ పట్టణం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఏఈ అనన్య, టీఓ అన్వేష్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి పటిష్టమైన భద్రత

**- జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**

**- వేములవాడలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**

వేములవాడ, ప్రభాతవార్త:



ఈ నెల 27న వేములవాడలోని రాజన్న క్షేత్రంలో జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భారీగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అధికారులకు సూచించారు. మంగళవారం ఆలయ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో ఆలయ పరిసరాలు, శివార్చన ప్రదేశం, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు సులభంగా, సౌకర్యవంతంగా దర్శంన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు. భక్తుల భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు, కళ్యాణోత్సవం, అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్ సదుపాయాలపై సైన్స్ బోర్డుపై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, రామ్ కిషన్ రావు తదితరులున్నారు.




# వేములవాడలో వైభవంగా శారదా పీఠాధిపతి జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శంకర మఠంలో మంగళవారం శారదా పీఠాధిపతి భారతి తీర్థ స్వామివారి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు, బ్రాహ్మణ నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మానికి శాస్త్రాలకు శారద పీఠం మూలమన్నారు. సనాతన సంప్రదాయాన్ని భారతీయ వారసత్వాన్ని కాపాడటానికి శృంగేరి పీఠం ఎంతో కృషి చేస్తుందన్నారు. భారతీ తీర్థ స్వామి ఆశీస్సులు దేశంపై హిందూ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్రాహ్మణులు, బుడంగారి మహేష్, పురాణం రాము, ఉమేష్ శర్మ తదితరులున్నారు.

# భీమన్నను దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాస రావు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో ఎల్.రమాదేవి స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు తదితరులున్నారు.

# హనుమాన్ మాల దారణ విద్యార్థులను బాదిన ఉపాధ్యాయులు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు హనుమాన్ మాల దీక్ష చేపట్టి స్కూలుకు వస్తున్న క్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు మాలధార చేసిన విద్యార్థులను మట్టలపై కొట్టిన వైనం వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళ్తే మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు హనుమాన్ మాల ధరించి స్కూలుకు వెళ్లిన క్రమంలో పంచ కట్టుకొని రావద్దని పాయింట్ ధరించి రావాలని విద్యార్థులను మట్టలపై బాదారు, విద్యార్థుల తల్లిదండ్రులు బిక్ష సమయంలో విద్యార్థిని తీసుకుని రావడానికి వెళుతున్న క్రమంలో ఒక ఉపాధ్యాయురాలు బొట్టు పెట్టుకొని స్కూల్ కి ఎలా వస్తావు, నీకు ఏం రూల్స్ ఉందని నిలదీయడం. తో పేరెంట్స్ కొంత మేర ఆందోళన చెందారు. మనం భారతదేశంలో ఉన్నామా లేక పాకిస్తాన్ వంటి ఇతర దేశాల్లో నివసిస్తున్నామా అర్థం కాలేదని పేరెంట్స్ కొంత మేరకు అవమానానికి గురి అయ్యారు. ఇట్టి విషయంపై పేరెంట్స్ మాల ధరించిన వాళ్ళని ఎలా కొడతారని అడిగితే మహిళ ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా మాట్లాడుతుండడం ఇక్కడ లేని నియమ



నిబంధనలు రుద్రంగిలోనే ఆంజనేయస్వామికి ఎందుకు ఉంటున్నాయో అర్థం కావడం లేదని, మాట్లాడుతుండడంతో ఆంజనేయ స్వాములు ఆందోళన గురైనారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే సందించి అట్టి ఉపాధ్యాయుల చర్యలు చేపట్టాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందు ఉండి కూడా బాల అంజన్న స్వాములపై ఇంత అనిచివేత ధోరణి ఎందుకో ప్రధానోపాధ్యాయుడు తెలియజెప్పాల్సిన బాధ్యత ఉందని సాములు వాపోతున్నారు.

# వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**అవగాహన కల్పిస్తున్న అధికారులు**

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఎంపీఓ రాజేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు మంగళవారంపరిపాలన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, పంచాయతీ విధులు, నిధువినియోగంపై గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 2వ తేది వరకు వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు కవితారెడ్డి, బూర నవీన్, మహేందర్ రెడ్డి లతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# రూ.1.50లక్షల ఎల్.ఓ.సి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారంకు చెందిన గడ్డం రవికి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కింద రూ.1.50లక్షల ఎల్.ఓ.సి మంజూరు చేయించారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవికి సహాయం కావాలని కోరగా, మంత్రి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్.ఓ.సిని మంజూరు చేయించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఈ ఎల్.ఓ.సి అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న మంత్రికి గడ్డం రవి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్**

మంథని రూరల్ ప్రభాతవార్త :

గ్రామంలోని పశువుల యజమానులు వాటి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు. మంగళవారం గ్రామంలో పశువైద్యుల ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పశువుల యజమానులు తప్పకుండా వాటి ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుడు రవీందర్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మంథని మార్కెట్ యార్డ్ అభివృద్ధికి 61.15 కోట్లు

రైతుల సౌకర్యం కోసం మరిన్ని అభివృద్ధి పనులు

శ్రీపాద మార్కెట్ యార్డ్ గా తీర్మానం

మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న



**మంథని ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో రైతు రాజ్యం లో రైతుల కోసం అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టడంలో భాగంగా మంథని మార్కెట్ యార్డ్ లో రైతుల సౌకర్యం కోసం రూ. 61.15కోట్ల తో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. మంథని మార్కెట్ కమిటీ ఏర్పాటు కోసం ఆనాటి ఎమ్మెల్యే ఉమ్మడి రాష్ట్ర స్పీకర్ దివంగత శ్రీపాదరావు 5.33 ఎకరాల స్థలాన్ని కేటాయించారని ఆయన గుర్తు చేశారు. ఎంతో విలువైన స్థలాన్ని మార్కెట్ కమిటీ , యార్డ్ కోసం కేటాయించిన మహనీయుని జ్ఞాపకార్థం మంథని మార్కెట్ యార్డ్ కు శ్రీపాద మార్కెట్ యార్డ్ గా నామకరణం చేస్తూ, ఇక్కడ శ్రీపాదరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పాలకవర్గం తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. మంథని మార్కెట్ యార్డ్ లో రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంవత్సరానికి రెండు పంటలు పండించే ఈ ప్రాంత రైతులకు ఇక్కడ యార్డ్ లో ధాన్యాన్ని విక్రయించు కునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులకు అవసరమైన టార్పోలిన్లు ధాన్యాన్ని ఆరబెట్టుకునే విధంగా మిషన్లు, మంచినీటి సౌకర్యం మొదలైనవి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా మొత్తం మార్కెట్ యార్డ్ లో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.61.15 కోట్లతో పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వీటిలో మార్కెట్ కమిటీ భవన మరమ్మత్తుల కోసం రూ. 5 లక్షలు, రైతుల రెస్ట్ రూమ్ కోసం రూ. 5 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం రూ.19.50 లక్షలు, సెంట్రల్ డ్రైనేజ్ కోసం రూ. 19.50 లక్షలు, మార్కెట్ యార్డ్ లో ఉన్న రెండు గోదాము లకు అదనంగా రెండు షట్టర్ల నిర్మాణం కోసం రూ. 7.15 లక్షలు, నాబార్డ్ నిధులతో నిర్మించిన గోదాముల మరమ్మతుల కోసం రూ. 5 లక్షలతో పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా మార్కెట్ యార్డ్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ. 98 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు ఆయన తెలిపారు. త్వరలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ నిధులు కూడా మంజూరు కానున్నట్లు అని తెలిపారు. గత రెండు సీజన్లలో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో రైతుల వద్ద ఎలాంటి కట్టింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో జరిగిన రైతు భరోసా కార్యక్రమానికి మంథని మండలం నుండి 500 మంది రైతులను తీసుకెళ్లడం జరిగిందన్నారు. మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రస్తుతం 7 గురు సెక్యూరిటీ గార్డు లు ఒక డీఈవో పనిచేస్తున్నారని, పూర్తిస్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా రెగ్యులర్ కార్యదర్శి నియమించే విధంగా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై అసెంబ్లీలో తీర్మానం చేయాలి



**మంథని రూరల్ ప్రభాతవార్త :**అంగన్వాడీ సమస్యల పరిష్కారాలు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. మంగళవారం మంథనిలో అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాని , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేసి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ ఈ పి చట్టాన్ని వ్యతిరేకిస్తూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వా డీలకు ఒక పూట బడులను నిర్వహించాలని మే నెలలో టీచర్లకు ఆయాలకు ఇద్దరికీ ఒకేసారి ఎలాంటి ఆటంకాలు లేకుండా సెలవులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా అంగ న్వాడీలకు క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు కే కుమారి, స్వరూప,సుగుణ,శోభ, సులోచన,భాగ్య, సుజాత, తదితర అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన పెంపు అవసరం

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి ప్రభాతవార్త:** క్షయ వ్యాధి (టిబి)పై ప్రజల్లో అవగాహన పెంపు అత్యంత అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. టిబి ఒక అంటువ్యాధి అయినప్పటికీ, సమయానికి గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని ఆమె పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా టిబి నిర్ధారణ, చికిత్స అందిస్తోందని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. టిబి రోగులను దూరంగా చూడకుండా, వారికి మానసికంగా తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన



కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆరోగ్య నియమాలను పాటించి టిబిని నిర్మూలించేందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉప అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ , ఎం.ఎల్.హెచ్.పి కర్రవుల.నవ్యశ్రీ, ఏ.ఎన్.ఎం మన్నాల రాణి,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ పాపమ్మ పాల్గొన్నారు.

## అక్రమ పట్టాలు రద్దు చేసి అర్హులకు భూమి కేటాయించాలి

మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను

**ముత్తారం, ప్రభాతవార్త:** అక్రమ పట్టాలు రద్దు చేసి అర్హులకు భూమి కేటాయించాలని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్ చేశారు. లేకుంటే తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ముత్తారం మండలం పోతారం గ్రామంలోని 59 సర్వే నంబర్ గల భూమిలో అక్రమ పట్టాలను రద్దు చేసి, అర్హులైన రైతులకు పట్టాలని ఇవ్వాలని మంగళవారం ముత్తారం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 80 సంవత్సరాల నుండి పోతారం గ్రామంలోని 59 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని గ్రామస్తులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే సాగు చేసు కుంటున్న వారికి పట్టాలు ఇవ్వకుండా, కొందరు అపరిచితులు ప్రభుత్వాలను మోసం చేసి పట్టాలు చేయించుకున్నారని మండిపడ్డారు. అక్రమంగా పట్టాలు పొందిన వారు బ్యాంకులలో రుణాలు తీసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ పట్టాలను తొలగించి, సాగులో ఉన్న నిరుపేద రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ముత్తారం తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై తహసిల్దార్ సానుకూలంగా స్పందించి వెంటనే విచారణకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను పంపిస్తానని హామీ ఇచ్చారు.పోతారం టి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు ఇట్టం గట్టయ్య, రైతులు చెలుకల చేరాలు, నూనె మల్లయ్య, నూనె రాయమల్లు, నూనె బుచ్చమ్మ, నూనె లచ్చయ్య, గోనెల రవి, గోనెల సంతు, ఉప్పు భూషణం, ఉప్పు నీల, ఉప్పు రాజేశం, ఉప్పు మొగిలి, ఉప్పు అంజి, బత్తుల దుర్గయ్య, బత్తుల రాజేశం, చల్ల బుచ్చిరాజు, చల్ల దేవమ్మ, ముస్కె కనకయ్య, చల్ల ఓదెలు, ఉప్పు ఎంకటి పాల్గొన్నారు.



మంథని వార్త

## ముత్తారంను టీబీ రహితంగా తీర్చిదిద్దాలి

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరేందర్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలాన్ని టీబీ రహిత మండలంగా తీర్చిదిద్దాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమరేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్, టీబీ అలర్ట్ పెద్దపల్లి జిల్లా విభాగం సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ టీబీ లక్షణాల గురించి, వ్యాధి ఎలా సోకుతుంది మరియు దానిని త్వరగా గుర్తించడం గురించి ప్రజలకు వివరించారు. టీబీ వ్యాధి చికిత్స, నగదు బదిలీ పథకం మరియు పోషకాహార కిట్ల గురించి అవగాహన కల్పించారు. వ్యాధి సోకే అవకాశం ఉన్న ఆరు రకాల ప్రజలను గుర్తించి వారికి అవసరమైన తెమడ పరీక్షలు, ఎక్స్రే పరీక్షలు నిర్వహించడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో నిర్వహించే పరీక్షల్లో పాల్గొని అందరూ అవగాహనతో ముందుండాలని అమరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ ఛాంపియన్స్, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## సిసి రోడ్ల పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్



**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో సిసి రోడ్ల పనులకు మంగళవారం గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మంత్రి శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ జెనరల్ సెక్రటరీ శ్రీను బాబు ఆదేశాల మేరకు 10 లక్షల రూపాయలతో ఈజీఎస్ ఫండ్ కింద సీసీ రోడ్ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అద్దూరి శ్రీకాంత్, గ్రామశాఖ అధ్యక్షులు తోగారి చంద్రయ్య , గ్రామ కార్యదర్శి సతీష్ వార్డు సభ్యులు మల్లారపు స్వామి, అద్దూరి శైలజసురేష్, తోట్ల శైలజసాగర్ దుబాసి విజయరంగయ్య మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ , ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె జమీల్, రతన్ రాజేశం, తాండ్ర ప్రవీణ్,వేముల సత్యం,పొట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సైన్స్ అండ్ స్పేస్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయండి

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఐ ఎస్ ఆర్ ఓ మరియు కేవల్ ల్యాబ్స్ వారి సహకారంతో బుధవారం పన్నూరు గ్రామంలో గల శ్రీ సాయిరాం గార్డెన్లో నిర్వహించే గ్లోబల్ సైన్స్ అండ్ స్పేస్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.ఈ ఎగ్జిబిషన్ లో ఐ ఎస్ ఆర్ ఓ హెడ్‌క్వార్టర్స్ పబ్లిక్ రీచ్ డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, ప్రతిష్టాత్మకమైన ఐ ఎస్ ఆర్ ఓ వారి "స్పేస్ ఆన్ వెహికల్ బస్ తీసుకురా నున్నారని , ఈ కార్యక్రమాన్ని రామగిరి మండల పరిధిలోగల అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సుమారు 1000 మంది తిలకించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున రామగిరి మండలంలో గల ప్రజలు, విద్యార్థులు ఈ గ్లోబల్ సైన్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి డోలోత్సవం, రథోత్సవం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డోలోత్సవం మరియు రథోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం డోలోత్సవం కార్యక్రమం నిర్వహించారు సాయంకాలం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ప్రతిష్టించి గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగించారు. భక్తులు "గోవిందా గోవిందా" నినాదాలతో పాటు వెంకటేశ్వర స్వామి పారాయణం చేస్తూ రథోత్సవంలో పాల్గొన్నారు.గ్రామమంతా భక్తి వాతావరణంలో మునిగిపోయింది. మహిళలు, యువకులు, పెద్దలు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా భక్తులకు త్రాగునీరు, అన్నదానం ,ప్రసాదాల ర్పాట్లు నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ సభ్యులు, వెలుగుమట్ల, బొంకూర్ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిదులు,గ్రామ పెద్దలు, యువకులు సమిష్టిగా కృషి చేశారు.



# కొడిమ్యాల అభివృద్ధికి అడుగులు

**చిలుకవాగు ప్రక్షాళన, బస్ స్టాండ్ నిర్మాణానికి రూ. 6 కోట్ల నిధుల విజ్ఞప్తి**

**మంత్రులు సీతక్క, పొన్నం లకు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ జీవన్ రెడ్డి**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా సర్పంచ్ జీవన్ రెడ్డి కృషి చేస్తున్నారు. మండల కేంద్రంలోని చిలుకవాగు ప్రక్షాళన కోసం రూ. 4 కోట్ల నిధులు, మోడల్ బస్ స్టాండ్ నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధుల మంజూరీ కోరుతూ మంగళవారం అసెంబ్లీలో వినతి పత్రం సమర్పించారు. సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రవాణా !! బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను కలిసి సమస్యల తీవ్రతను వివరించారు. పట్టణ ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా చిలుకవాగు శుద్ధి అత్యవసరమని, అలాగే బస్ స్టాండ్ నిర్మాణం వల్ల ప్రయాణ సౌకర్యాలు మెరుగవుతాయని ప్రతిపాదించారు. ఈ విషయంపై మంత్రులు సానుకూలంగా స్పందించి, నిధుల కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా సహకరిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి సర్పంచ్ జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# వేలం పాట ఈ నెల 26కు వాయిదా

**ధర్మపురి,ప్రభాతవార్త:**

ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఉదయం నిర్వహించిన వేలంపాటలో సరైన మొత్తంలో వేలం పాట పాడకపోవడంతో వాహన పార్కింగ్, శనివారం సంత కోసం నిర్వహించాల్సిన వేలంపాట ఈనెల 26 కు వాయిదా వేశారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు హాజరయ్యారు. పశువార సంత వేలంలో ఇద్దరు అభ్యర్థులు పాల్గొనగా బండారి రాజన్న అధిక పాట పాడి వేలం హక్కులు దక్కించుకున్నారు. వాహన పార్కింగ్,వార సంత కోసం నిర్వహించిన వేలంలో గత సంవత్సరం కంటే తక్కువ మొత్తంలో వేలం పాట పాడడంతో ఈ నెల 26 కు వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.ఇట్టి వేలంలో పాల్గొనాలనుకున్న నూతన అభ్యర్థులు డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకొని ఈ నెల 26 న ఉదయం 11.00 గం.లోపు మున్సిపల్ కార్యాలయానికి రావాలని కమిషనర్ తెలిపారు.

# బాధితురాలి వైద్య ఖర్చులకు రూ.10 వేలు సాయం

**ధర్మపురి,ప్రభాతవార్త:**



ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన జెల్ల జమున గత కొంతకాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా,గ్రామానికి చెందిన కొందరు దాతలు మంగళవారం రూ.10 వేలు సాయం అందించారు. జమున భర్త ఆర్థికంగా ఇబ్బందులు పడుతూనే ఆమెకు వైద్యం చేయిస్తున్నారు. స్థానికులు తమవంతుగా కొంత సహాయాన్ని అందించి,మరికొందరు దాతలు సైతం ముందుకు రావాలని వారు కోరారు.

# జూలపల్లి లో ఉచిత మెగా వైద్య శిబిరం

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా గైనకాలజిస్ట్, పీడియాట్రీస్, ఆర్తో, జనరల్ మెడిసిన్,కంటి వైద్యులు,డెంటల్ పలు స్పెషలిస్ట్ వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ పాతకుల అనూష ,ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి,వైద్య సిబ్బంది,నాయకులు పాతకుల అనిల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చందుర్తి మండలంలో వడగండ్ల వాన

## నేలరాలిన ధాన్యం

**చందుర్తి మార్చి 24, ప్రభాతవార్త:** చందుర్తి మండలంలో మంగళవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. చందుర్తి మండల కేంద్రంతో పాటు రామన్నపేట, తిమ్మాపూర్, అసిరెడ్డిపల్లి, మర్రిగడ్డ బండపల్లి తో పాటు పలు గ్రామాలలో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వర్షం కురిసింది. వరి,మొక్క జొన్న వంటలు దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లో కాయలు గాలికి రాలిపోయాయి. పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు,వరి పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# పీ.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో చెలిమి అవగాహన కార్యక్రమం

**బీర్పూర్ ప్రభాత వార్త**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పథకంలో భాగంగా చెలిమి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెలిమి అనగా స్నేహం, విద్యార్థులలో దాగివున్న అంతర్గత సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయడం మరియు శారీరక ,మానసిక అభివృద్ధి మరియు భావోద్వేగాలను నియంత్రణ సామాజిక స్పృహ, నైతిక విలువలు, మంచి ప్రవర్తన ,మంచి అలవాట్లు, యోగ, స్వేచ్ఛ సమానత్వం ,సౌభ్రాతృత్వం , సహకార భావం,పెంపొందించడం గురించి అవగాహన చేసినామన్నారు.విద్యార్థులు కలర్ పేపర్లు ద్వారా వివిధ రకాల మోడల్స్ పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి మోడల్స్, ఫ్లవర్స్ ,ఐడి కార్డ్స్ బ్యాడ్జి, నమూనాలు తయారు చేసి ప్రదర్శించడం అనంతరం యోగ ఆసనాలను వేయించినట్టు తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రాయింగ్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ తృతీయ బహుమతులను అందజేసే ప్రోత్సహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సిరూప నాగభూషణం గారు మాట్లా డుతూ చెలిమి కార్యక్రమం విలువలతో కూడిన విద్యను అందిస్తుందనీ నేటి బాలలే రేపటి పౌరులు మంచి ప్రవర్తన, మంచి అలవాట్లు కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మరియు నమూనాలు తయారుచేసిన ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, షేక్ రజియా, బి. లలిత ,జి .మోనిక విద్యార్థుల తల్లిదండ్రులు గంధం రమేష్ పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# కోత దశలో యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

## జిల్లా ఉద్యాన అధికారి లత



**గొల్లపల్లి/బుగ్గారం, ప్రభాతవార్త :** మరో రెండు మూడు నెలల్లో కోతకు వచ్చే ఆయిల్ పామ్ తోటల రైతులు తప్పనిసరిగా సూచించిన యాజమాన్య పద్ధతులను పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి లత పేర్కొన్నారు మంగళవారం గొల్లపల్లి మండలంలోని బొంకూర్, బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామాలలో ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు.బొంకూర్ గ్రామానికి చెందిన కనపర్తి దామోదర్ రావు, లక్ష్మణ్ రావు సాగు చేస్తున్న 13 ఎకరాల తోటలను, గోపులాపూర్ గ్రామానికి చెందిన కొమ్మినేని తిరుపతి సాగు చేస్తున్న 11 ఎకరాల తోటలను సందర్శించారు. వివిధ దశల్లో ఉన్న గెలలను పరిశీలించి, తగిన ఎరువుల వినియోగం, సంరక్షణ చర్యలు, నీటిపారుదల విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోతకు సమీపంలో ఉన్న తోటలలో సమయానికి ఎరువులు, నీరు అందించడం అత్యంత కీలకమని తెలిపారు. గెలలను సరైన దశలో కోయడం ద్వారా దిగుబడి మరియు నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గెలల కోతకు సంబంధించిన సరైన విధానాలపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి హెచ్ఈఓ వంశీకృష్ణ, అన్వేష్, గోపులాపూర్ సర్పంచ్ బీర్పూరి తిరుపతి, శేఖల్ల సర్పంచ్ పర్శ రమేష్, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, అడ్వకేట్ పాదం తిరుపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, లోహియా క్లస్టర్ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సంజీవ్, రాజకుమార్ మరియు ఆయిల్ పామ్ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతోత్సవ కమిటీ ఏకగ్రీవం

## చైర్మన్ గా చెన్న కుమార స్వామి నియామకం

**ఎండపల్లి ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహాత్మా జ్యోతిభా పూలే జయంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్లో జరపనున్న ఉత్సవాలకు ఎండపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అన్ని దళిత సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం మం డలంలోని రాజారాంపల్లిలోని ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్గా కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న కుమార స్వామిని కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి రాబోయే తరాలకు స్ఫూర్తి నింపుతామని అన్నారు.జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమార స్వామి, గౌరవ అధ్యక్షులు, మంతెన లక్ష్మణ్, కోడి గంగయ్య, చుంచు మల్లేష్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల తిరుపతి, చీమల కనకయ్య, దూడ భూమయ్య,ప్రధానకార్యదర్శి మంతెన సంజీవ్, దేవి రవీందర్, ముఖ్య సలహాదారులు గజ్జల రాజేశం, వర్కపురం రవి, నేతరి మల్లేశం, ఆరేల్లి మహేష్, చొప్పదండి,లక్ష్మణ్,సలహాదారులు, బోయిని మధు, ఆరెల్లి అనిల్, కోశాధికారి వడ్కపురం అశోక్, సంయుక్త కార్యదర్శిలు, బెంబడినరేష్, ఒరగంటి నాగేష్, దావుల అనిల్, సహాయ కార్యదర్శి లు, చిలుక అనిల్, మంతెన స్వామి, ఉప్పులేటి మారుతి, పాక రవీందర్, ప్రచార కార్యదర్శిలు, గౌరీ చిరంజీవి, జంగిలి హనుమాన్లు, దొనకొండ శంకర్, కనుకుట్ల రఘువర్ధన్, కార్యవర్గ సభ్యులు, మన్నె జితేందర్, గుమ్మడి లక్ష్మీనారాయణ, చిన్న సత్తయ్య, కుశనపల్లి రాయమల్లు, దూటా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

**కొనుగోలు కేంద్రాలో మౌలిక సదుపాయాలు కల్పించాలి ● కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**
యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మోలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని తెలిపారు. 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కోఆపరేటివ్, డిఆర్డిఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించే జయంతి వేడుకలపై సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి త్రీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ సిబ్బందికి అలాగే ప్రజలకు క్రమంగా క్షయ వ్యాధి (టి బి)పరీక్షలు నిర్వహించి, డయాలసిస్ చేయాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. క్షయవ్యాధి టి బి పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, సమయానికి పరీక్షలు చేయించుకొని సరైన చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా టి బి వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన పేర్కొన్నారు. టి బి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిరక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలను పాటించడం ద్వారా వ్యాధిని త్వరగా నియంత్రించవచ్చని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. టి బి లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు మరియు చికిత్సపై వైద్య అధికారులు ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలకు క్షయ వ్యాధి పట్ల పూర్తి స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలకు సందేశాన్ని చేరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా వైద్యాధికారి డా. సుజాత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించాలి

**■జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



గర్భిణీ మహిళలకు మాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరుపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణుల వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణులను ఆసుపత్రికి తరలించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో 182 ప్రసవాలు జరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ సంఖ్య మరింత పెరగాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఇచ్చే సమాచారాన్ని సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ప్రసవం తర్వాత తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణతో పాటు రెగ్యులర్ టీకాలు వేయాలని స్పష్టం చేశారు. మంథని కేంద్రం గతంతో పోలిస్తే మెరుగ్గా పనిచేస్తోందని, అక్కడ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు డ్యూటీ డాక్టర్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో అలసత్వం ప్రదర్శించరాదు

**⊙జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**⊙పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా చేసిన ఎస్పీ**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళ వారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోద వుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, వార్డులు, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోల్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. నేరాల నివారణలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని, కీలక ప్రదేశాల్లో మరిన్ని కెమెరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అరయ్, ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్‌కు మళ్లీ షట్‌డౌన్

**-నైట్రోజన్ పైప్‌లైన్ లోపం కారణం**



**గోదావరిఖని, ప్రభాత వార్త:**
పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) కర్మాగారం మంగళవారం తొలి షిఫ్టులో సాంకేతిక లోపంతో తాత్కాలికంగా నిలిచిపోయింది. ప్లాంట్‌లోని నైట్రోజన్ పైప్‌లైన్ దెబ్బతినడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే గ్యాస్ సరఫరా తగ్గుదల కారణంగా కర్మాగారం సుమారు 50 శాతం సామర్థ్యంతోనే నడుస్తుండగా, తాజా లోపంతో పూర్తిస్థాయి ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో ఎరువుల ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశముంది. గత రెండు నెలల వ్యవధిలో ఇదే తరహా సమస్యలతో మూడు సార్లు ప్లాంట్ షట్‌డౌన్ కావడం ఆందోళన కలిగిస్తోంది. తరచూ సాంకేతిక లోపాలు తలెత్తుతుండటంపై కార్మికులు, స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు పునఃప్రారంభం కావడానికి సుమారు పది రోజులు పట్టే అవకాశముందని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
సీ.ఎస్.ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సీఎసఆర్ నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలం పరిధిలో చేపట్టిన పనుల ప్రస్తుత స్థితిగతులపై పూర్తిస్థాయి నివేదిక అందించాలని సూచించారు. రామగుండం పరిధిలో సింగరేణి సంస్థ ద్వారా ఐదు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అవి మంజూరయ్యేలా చూడాలని వెల్లడించారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామగుండంలోని గ్రంథాలయ ఆధునికీకరణ, కొత్త ఫర్నిచర్, అవసరమైన పుస్తకాలు మరియు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ నిధులను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.

## విద్యుత్ రంగంలో రామగుండం దూకుడు

సౌర, థర్మల్ సామర్థ్యాల పెంపు

వేసవి డిమాండ్ దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లు

సమృద్ధిగా బొగ్గు, ఆయిల్ నిల్వలు

ఎన్టీపీసీ ఈ డి చందన్ కుమార్ సమం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టిపిసి మిలియన్ హాల్లో మంగళవారం పాత్రికేయుల సమావేశంలో రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో అదనంగా 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా అందుబాటులో ఉందన్నారు.వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ పెరగనున్నదని, దానికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. బొగ్గు, ఆయిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని స్పష్టం చేశారు.ఇప్పటికే 100 మెగావాట్ల ఫ్లోటింగ్, 10 మెగావాట్ల గ్రౌండ్ సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఉత్పత్తిలో ఉండగా, ఈ నెలలోనే 176 మెగావాట్ల (120 మెగావాట్లు గ్రౌండ్, 56 మెగావాట్లు ఫ్లోటింగ్) సౌర ప్రాజెక్టులు కమిషనింగ్‌కు సిద్ధమయ్యాయని తెలిపారు.గ్రిడ్ నుంచి ఫస్ట్ టైమ్ చార్జింగ్ కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.తక్కువ కార్బన్ ఉద్గారాల దిశగా బ్యాటరీ స్టోరేజ్ యూనిట్, కార్బనేటెడ్ బ్రిక్స్ తయారీ ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. పర్యావరణ నిబంధనల అమలులో భాగంగా ఎఫ్‌జీడీ వ్యవస్థ తెలంగాణ ప్రాజెక్టులో అమల్లో ఉండగా, రామగుండంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.సిఎస్ఆర్ నిధులు గతంలో రూ.7 కోట్ల నుంచి ఈసారి రూ.15 కోట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ ముకుల్ రాయ్, రామగుండం ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ జనరల్ మేనేజర్ మనీష్ అగర్వాల్, మెయింటెనెన్స్, అడ్మినిస్ట్రేషన్ జనరల్ మేనేజర్ అభిజిత్ దత్తా, ప్రాజెక్ట్స్ జనరల్ మేనేజర్ బినోయ్ జోష్ ,తెలంగాణ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ డి.ఎస్. రావత్, మానవ వనరుల విభాగం సహాయ ప్రధాన మేనేజర్ బిజోయ్ కుమార్ సిక్దార్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ విద్యార్థులకు ఉద్యోగాలు

రామగిరి ప్రభాతవార్త



మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో ఉద్యోగాలు దక్కాయి. దేశంలో పెద్ద కంపెనీలలో ఒకటైన కంట్రోల్ ఎస్ క్లోడ్ 4 సిలో ఏకంగా 28 మందికి ఉద్యోగాలు దక్కాయి. వీరికి ఒక్కొక్కరికి 5 లక్షల ప్యాకేజీ చెల్లించనున్నట్లు కంట్రోల్ ఎస్ క్లోడ్ 4 సి ఇంచార్జి కామేశ్ కాంపెల్ల పంపిన నియామక పత్రాల్లో పేర్కొన్నారు. మంథని కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు కంట్రోల్ ఎస్ క్లోడ్ 4 సి కంపెనీ ఆన్లైన్ ద్వారా స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి సాంకేతిక ఇంటర్వ్యూ నిర్వహించారు. చివరగా హెచ్ఆర్ రౌండ్ జరిపి 28 మందిని ఎంపిక చేశారు. ఉద్యోగాలు పొందిన వారిలో సివిల్ ఇంజనీరింగ్ 8, మెకానికల్ ఇంజనీరింగ్ 3, ఇఇఇ 2, కంప్యూటర్ సైన్స్, ఎఐఎంఎల్ 14 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ప్యాకేజీగా ప్రకటించారు. ఇఇఇకి చెందిన ప్రవీణ్ వికాస్ కు మాత్రం 6 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఫైనలియర్ పూర్తయిన వెంటనే ఉద్యోగాల్లో చేరాలని కోరారు. దేశంలో ఎక్కడైనా వీరిని నియమించనున్నట్లు పేర్కొన్నారు. కంట్రోల్ ఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పేరు పేరున అభినందించారు. ఇప్పటి వరకు 150 మందికి క్యాంపస్ ప్లేస్మెంట్స్ వచ్చాయని ప్రిన్సిపాల్ తెలిపారు. కంట్రోల్ ఎస్ కంపెనీ త్వరలోనే మంథని కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు రంగం సిద్ధమైందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, ప్లేస్మెంట్స్ ఇంచార్జి కావ్య, పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా పారిశుధ్య డ్రైవ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మంగళవారం 11వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలలో చెత్తను తొలగించడం, శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.అలాగే అమృత్ 2.0 ప్రణాళికలో భాగంగా పెరిగిద్ద హనుమాన్ టెంపుల్ సమీపంలో ఉన్న మెయిన్ ట్యాంక్ నుండి సబ్ ట్యాంకులకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులను అధికారులు పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షి ంచి, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ ఛైర్పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, వరప్రదీప్ ఊట్ల, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో కిడ్నీ శస్త్రచికిత్సలు విజయవంతం

అధునాతన పద్ధతిలో ఇద్దరు మహిళలకు చికిత్స



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో ఇద్దరు మహిళలకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. కొలనూరుకు చెందిన 27 ఏళ్ల మహిళ కిడ్నీలో రెండు సెంటీమీటర్ల మేర ఉన్న రాయిని అధునాతన పిసిఎనఎల్ పద్ధతిలో తొలగించి స్టెంట్ అమర్చారు. అలాగే గోదావరిఖనికి చెందిన 45 ఏళ్ల మహిళకు గతంలో వేసిన స్టెంట్ ను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. యూరో సర్జన్ డాక్టర్ సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, అనస్థీషియా డాక్టర్ భవాని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఈ బృందంలో పాల్గొని ఆపరేషన్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని, సిబ్బందిని సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఆధునిక వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అమరవీరుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

పెద్దపల్లి ఐటిఐలో మై భారత్ చైతన్య ర్యాలీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన షహీద్ దివస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు భారీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కళాశాల ఆవరణలో శ్రమదానం చేపట్టి మొక్కలు నాటారు. దేశభక్తిని చాటుతూ విద్యార్థులు చేసిన నినాదాలు హోరెత్తాయి. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితో పాటు యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు



## సింగరేణి బకాయిలను వెంటనే చెల్లించాలి

రాజకీయ జోక్యంతో సంస్థ మనుగడకు ముప్పు

ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

రామగిరి ప్రభాతవార్త







సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.51వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త గనులు ప్రారంభించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం అర్జీ 3 ఏరియా సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో జరిగిన సేవ్ సింగరేణి పోరు జాత కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని ఆరోపించారు. ముఖ్యంగా సింగరేణిలో రాజకీయ జోక్యం వల్ల కొత్త గనులు రావడం లేదని, ఉన్న గనులు మూసివేతకు దగ్గరలో ఉన్నాయని, వెంటనే కొత్త గనులను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన రూ.51వేల కోట్ల బకాయిలను చెల్లించాలని, ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును నిర్వహించాలని డిమాండ్ చేశారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యం చేయడం వల్లే ఇవ్వడం లేదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం ఏఐటీయూసీతో జరిపిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఒప్పుకున్న డిమాండ్లను అమలు చేయకుండా యాజమాన్యం నిరక్ష్యం చేస్తుందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్‌లపై సింగరేణి వ్యాప్తంగా ఈనెల 30వరకు ఏఐటీయూసీ సేవ్ సింగరేణి పోరు జాతను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికులకు సంబంధించిన మెడికల్ బోర్డు ను ఏర్పాటు చేయడంలో యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యం చేస్తుందని వీరి మూలాన నేడు 300 మంది కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు నేడు రోడ్ న పడే పరిస్తితి నెలకొందన్నారు.సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన విజ్ఞప్తి ని అంగీకరించిన సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించినప్పటికీ ఇంకా అ సమస్యపై కాలయాపన చేస్తున్నారని ఆరోపించారుసింగరేణిలో డిస్మిస్ కార్మికుల సమస్యను పరిష్కరిస్తామనికార్మికుల సౌకర్యార్థం హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తామని యాజమాన్యం కార్మికులను మభ్యపెడుతూ ఇప్పటికీ కాలయాపన చేస్తున్నారు.సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్‌లో సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కే రాజకుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లు వై వి రావు, ముసుకే సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, తాండ్ర సదానందం, బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ క్రాంతి, ఫిట్ సెక్రటరీలు గంగాధర్, సురేష్, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి ప్రభాతవార్త** ప్రజలందరి సహకారంతో గ్రామం అభివృద్ధి లో ముందుకెళ్తుందని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీ రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ ఆధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామం సమగ్ర అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పి.వి.రావు పిలుపునిచ్చారు. గ్రామ శుభ్రత, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి కుటుంబం గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నన్న మణితేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం అధ్యక్షుడి ముందస్తు అరెస్ట్...

**జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త):**




జమ్మికుంట మండలంతెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వడ్డెరల ఆత్మ గౌరవ కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వడ్డెర సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడు పల్లపు రవి ని పోలీస్ లు ముందస్తు గా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పల్లపు రవి మాట్లాడుతూ ఎన్ని అక్రమ అరెస్ట్ లు చేసిన వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేవరకు మా పోరాటం ఆగదని అన్నారు. అలాగే వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన ర్యాలీ...

**జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త):**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులతో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. టిబి




అంతం మన అందరి పంతం. టిబి రహిత సమాజాన్ని నిర్మిద్దాం. టిబి కి పరీక్షలు ఉచితం టిబి కి మందులు ఉచితం వంటి నినాదాలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి టిబి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవటం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, దగ్గులో తెమడ పడటం, అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయించు కోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించి ,టిబి ప్రతిజ్ఞ చేసించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసు మని, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ, టిబి క్లస్టర్ కోఆర్డినేటర్ తిరుపతి, ఆశా కార్యకర్త సునీత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ప్రభుకు ఘన సన్మానం.....

**ప్రభును అభినందించిన సీనియర్ పాత్రికేయుడు పబ్బు శ్రీనివాస్...**

**జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త):**

ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నుండి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో చేరి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ను నియమించడం అభినందనీయమని సీనియర్ పాత్రికేయుడు పబ్బు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో శాలుతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యలు పరిష్కార దిశగా పనిచేయాలని కోరారు. బీసీ ఎస్సీ ఎస్టి మైనారిటీ అగ్రకులాల పేదలను ఏకం చేస్తూ బహుజన రాజ్యాధికార కోసం అహర్నిశలు పనిచేసే హుజురాబాద్ గడ్డను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని అన్నారు. ప్రభు నాయకత్వంలో యువకులందరూ బిఎస్పి లో చేరి బహుజన వాదాన్ని మరింత బలంగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల సతీష్, బండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పంటల సాగులో భూమి ఆరోగ్యం చాలా ముఖ్యం.....

**కెవికె శాస్త్రవేత్త విజయ్, ఏవో ఖాదర్ హుస్సేన్...**

**జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త):**

రైతులు చేపట్టే పంటల సాగులో భూమి ఆరోగ్యం చాలా ముఖ్యమని కేవీకే శాస్త్రవేత్త విజయ్, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ బిటిటి హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో మండలంలోని మడిపల్లి, అంకుశాపూర్ గ్రామ రైతులకు మంగళవారం మడిపల్లి రైతువేదిక లో పంటల సాగులో నానో యూరియా ఉపయోగం, వరి, మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్త విజయ్, ఏవో ఖాదర్ హుస్సేన్ లు మాట్లాడుతూ ప్రధాన పంటకు ముందు పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగా, జనుము, పిల్లి పెసర వంటి పొలంలో చల్లి పూత వచ్చే సమయానికి నేలలో



కలియదున్నడం వలన భూమి పాటు ఉంటుందని తెలిపారు. భూమిలో ఆర్గానిక్ కర్బనం ఉన్నప్పుడే భూమి సారం ఉన్నట్టు అని తెలిపారు. జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి పద్ధతిలో సాగు చేయడం జరుగుతుందని, రైతులు కెవికె ను సందర్శించి ఇట్టి సాగు విధానాన్ని అలవరుచుకోవడం వలన నేల ఆరోగ్యంతో పాటుగా మనుషుల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. పంటలకు చీడపీడలు ఆశించకుండా ఉండడం కొరకు సూడోమోనాస్ ను పంట కాలంలో మూడుసార్లు పిచికారి చేసినట్లయితే పంట ఎటువంటి రోగానికి గురికాకుండా ఉంటుందని అన్నారు. పిచికారి చేసిన సమయంలో వేప నూనెను వాడినట్లయితే పురుగులు పెట్టిన గుడ్లను నాశనం చేయపడతాయని తల్లి పురుగులు ఇట్టి పంటపై గుడ్లు పెట్టడం జరగదన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటలో అగ్గి తెగులు ఉధృతి గమనించడం జరుగుతుందని సస్యరక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. యూరియా ను అధిక మోతాదులో వాడడం వలన పంట వివిధ రోగాలకు పురుగులు ఆశించడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. నానో యూరియాను బాటిల్లో యూరియా శాతాన్ని 20!! పెంచడం జరిగిందని పంట మొదటి రెండు దఫాలు పై పాటుగా యూరియా బస్తాలను వాడిన తర్వాత మూడు నాలుగు దఫాలలో నానో యూరియాను స్ప్రే చేసుకున్నట్లయితే మంచి దిగుబడులను పొందవచ్చునని తెలిపారు. నానో యూరియాను కేవలం ట్రైసైక్లజోల్ , ఏమమెక్టిన్ బెంజోయేట్,సిఓపి నీ మినహాయించి అన్ని రకముల పురుగుమందులతో కలపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి సర్పంచ్ పసుల తిరుమల వెంకటేష్, అంకుశాపూర్ సర్పంచ్ కవిటే కుమారస్వామి, ఉపసర్పంచ్ కే కొండల్ రెడ్డి ఏఈఓ రాంప్రసాద్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి డిఎంహెచ్ఓ

**కరీంనగర్ హెల్త్(ప్రభాతవార్త):**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటరమణ అన్నారు. మంగళవారం కరీంనగర్ కార్యాలయ మీటింగ్ హాల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశాఫెసిలిటేటర్స్ తో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భధారణ సమయంలో అనారోగ్య సమస్యలు ఉంటే గైనకాలజిస్ట్ చేత వారికి చికిత్స అందించి, నార్మల్ డెలివరీ కొరకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలు ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా ప్రేరేపించాలన్నారు. 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ రక్తపోటు, షుగర్ పరీక్షలు చేసి, నిర్ధారణ అయిన వారందరికీ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులు అందేలా చూడాలన్నారు. తీవ్ర పోషక ఆహార లోపం కలిగి ఉన్న పిల్లలను, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ఆర్.బి.ఎస్.కే, 102 వాహనాలను ఉపయోగించి పోషకాహార పునరావాస కేంద్రానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటిటి పిఓ డా.ఉమాశ్రీ, డిపిహెచ్ఎన్ఓ విమల, ఆశాఫెసిలిటేటర్స్, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యను అందిస్తాం

**వాగేశ్వరీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి**

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త) :**

కరీంనగర్ జిల్లాలోని వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రెడిటేషన్ లభించినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. కళాశాలలోని మూడు కోర్సులకు ఎన్బీఏ వచ్చిందని వాగేశ్వరీ విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంగ్ర శ్రీనివాస రెడ్డి, జాయింట్ సెక్రటరీ ద్యావ శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్లు విశ్వనాథ్ వినోద్, ప్రకాష్ రెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ, ఈఈఈ, ఈసీఈ



విభాగాలకు ఎన్బీఏ లభించిందని తెలిపారు. ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటగా వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు నాక్ ఏ ప్లస్ తోపాటు మూడు బ్రాంచీలకు ఎన్బీఏ రావడంతో గర్వకారణంగా ఉందన్నారు. 2023 జనవరిలో తమ కళాశాలకు నాక్ ఏ ప్లస్, 2025లో అటానమస్ రావడం జరిగిందన్నారు. 2026 జనవరిలో ఎన్బీఏ బృందం తనిఖీలు నిర్వహించిందని, ఇప్పుడు మూడు కోర్సులకు ఎన్బీఏ వచ్చిందని తెలిపారు. ఇది మూడేళ్ళ పాటు ఉంటుందన్నారు. తమ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, దీనికి ఎన్బీఏ గుర్తింపు రావడమే కారణమని అన్నారు. ఇది రావడానికి కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు ఫ్యాకల్టీ కృషి ఉందన్నారు. సీనియర్ ఫ్యాకల్టీతో ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతూ రాజీ లేకుండా విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.

ఫార్మసీ కళాశాలకు అటానమస్...

ఉత్తర తెలంగాణాలోనే మొట్టమొదటిసారిగా వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు జేఎన్టీయూ అటానమస్ గుర్తింపును అందించిందని కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంగ్ర శ్రీనివాస రెడ్డి తెలిపారు. మొదట నాక్ ఏ ప్లస్ వచ్చిందని, తమ కళాశాలకు అటానమస్ వచ్చిందని ఆయన చెప్పారు. ఫార్మసీ కళాశాలల్లోనే తమ కళాశాలకు అటానమస్ రావడం సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేదుంకు తాము కృషి చేస్తున్నట్లు, అలాగే ఎన్బీఏ వచ్చేలా తాము, తమ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ కృషి చేస్తామని తెలిపారు.

## అధిక ఆస్తి పన్నులపై ఆర్టీ ఐ సమాచారం కోరిన కార్పొరేటర్ కాల్వ మల్లేశం:

**తిమ్మాపూర్, (ప్రభాత వార్త) :**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధి 8వ డివిజన్ అలుగునూరులో అధికంగా విధిస్తున్న ఆస్తి పన్నుల అంశంపై కార్పొరేటర్ కాల్వ మల్లేశం ఆధ్వర్యంలో స్థానికులు సమాచార హక్కు చట్టం 2005 ఆర్టీ ఐ ద్వారా సమాచారం కోరుతూ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. సుమారు ఏడు సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన అలుగునూరు ప్రాంతంలో ప్రస్తుతం విధిస్తున్న ఆస్తి పన్నులు అధికంగా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు ఎనభై శాతం వ్యవసాయాధారం దినసరి కూలీలుగా ఉన్న ఈ ప్రాంతంలో ప్రజల ఆదాయాలు పెద్దగా పెరగకపోయినా పన్నులు మాత్రం పెరుగుతుండటంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామం విలీనానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు పన్నుల విధానం గత ఏడు సంవత్సరాల పెంపు వివరాలు పన్నుల లెక్కింపు విధానం ప్రస్తుత రేట్లు వంటి అంశాలపై పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా నగరంలోని గీతాభవన్ చౌరస్తా బస్టాండ్ క్లాక్ టవర్ భగత్ నగర్ కోర్టు సర్కిల్ మంచిర్యాల చౌరస్తా ప్రాంతాల్లో పన్నుల విధానం ఎలా ఉందో వివరాలు ఇవ్వాలని అలుగునూర్ తో ఉన్న తేడాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమంజ సంపత్ కుమార్ ఎలవేని రాజు కుమార్ సిరిసిల్ల అనిల్ కుమార్ తోర్తి ప్రశాంత్ ఎండి ఫయాజ్ ఎండి అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

